RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక: 28 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | శనివారం 2-5-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

తెలంగాణ వాణి

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292

## బీఆర్ఎస్‌లో సెగలు పుట్టిస్తున్న

# "టీఆర్ఎస్"..




**హైదరాబాద్** ఒక ఉద్యమ నాయకుడి కూతురుగా రాజకీయాల్లోకి అడుగు పెట్టింది.. తెలంగాణ ఉద్యమ సమయంలో బతుకమ్మను భుజాలకు ఎత్తుకుంది.. మహిళా లోకాన్ని ఉద్యమం వైపు నడిపించి పార్టీలో తనదైన ముద్ర వేసింది.. కానీ.. రాజకీయ కుట్రలకు బలై, జైలు పాలై ఆ తర్వాత కోర్టు ద్వారా నిర్దోషిగా నిరూపించబడి బయటికి రావడం.. ఉన్న పార్టీలోనే ఆదరణ లేక అక్కడి నుంచి అవమానంతో నిష్క్రమించి, చివరకు కుటుంబంతో కూడా బంధం విడిపోయిన గాయపడ్డ పులిలా మారింది.. వేరే కుంపటి పెట్టి.. ఇటీవల కాలంలో బీఆర్ఎస్ కు ఊహించని ట్విస్టులు ఇచ్చింది. ఇప్పుడు తాజాగా కల్వకుంట్ల కవిత సొంతంగా పార్టీ పెట్టడం.. దానికి బీఆర్ఎస్ వదులుకున్న టీఆర్ఎస్ గా నామకరణం చేయడం.. వివాదాలు ఎదురు కాకుండా తెలంగాణ రాష్ట్ర సేనగా నామకరణం చేయడం ఎలక్షన్ కమిషన్ కూడా ఆమోద ముద్ర వేయడంబీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ కు మింగుడు పడని వ్యవహారంగా మారింది. ఇది పార్టీలో పెను ప్రకంపనలు సృష్టించబోతుందా..? కవిత టీఆర్ఎస్ కొత్త చరిత్ర లిఖించబోతుందా.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో బడా నాయకులు కొందరు కవిత పెట్టిన టీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లేందుకు వ్యూహాలు సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. స్వతహాగా ఎదుగుదామని భావిస్తూ టీఆర్ఎస్ నామాన్ని వీడకుండా కవితక్క పార్టీలో కంటిన్యూ చేయడానికి చప్పు కింద నీరులా కొందరు నేతలు పావులు కదుపుతున్నారు. ఒక్కసారి వివరాల్లోకి వెళితే.. నిన్నటి నీడలు.. తెలంగాణ ఉద్యమంలో, బీఆర్ఎస్ పార్టీలో కల్వకుంట్ల కవిత పాత్ర తీసిపారవేయలేనిది. ఉద్యమ నాయకుడు, తర్వాత కాలంలో రెండు విడతల ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని వెళ్ళిన కేసీఆర్ కూతురుగా రంగ ప్రవేశం చేసినప్పటికీ పార్టీ కోసం తన సోదరుడితో సమానంగా పోరాడిన ఘన చరిత్ర కవితకు ఉంది. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ సమయంలో కల్వకుంట్ల కవిత మహిళలందరిని ఒక గొడుగు కిందికి తెచ్చేందుకు ఎన్నుకున్న బతుకమ్మ సందడి, ఈ క్రమంలో వెలుగులోకి వచ్చిన బతుకమ్మ

2లో..

## పెండింగ్ చలాన్ల పేరుతో

# మళ్లీ బండి జప్తు

**- హోం సెక్రటరీ, డీజీపీలకు హైకోర్టు నోటీసులు**

- వాహనాలు సీజ్ చేయవద్దంటూ గతంలోనే హైకోర్టు ఆదేశాలు
- హైకోర్టు ఆదేశాలను పాటించకుండా వాహనాలు సీజ్ చేస్తున్న పోలీసులు
- హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన బాధితుడు




**హైదరాబాద్** పెండింగ్ చలాన్లు ఉన్నాయనే నెపంతో వాహనాలను జప్తు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. న్యాయస్థానం గతంలో జారీ చేసిన స్పష్టమైన ఉత్తర్వులను ఉల్లంఘిస్తున్నందుకు గాను ఉన్నతాధికారులకు కోర్టు నోటీసులు జారీ చేసింది. పెండింగ్ చలాన్లు ఉన్నంత మాత్రాన పోలీసులు వాహనాలను సీజ్ చేయకూడదని గతంలోనే హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే, ఈ ఆదేశాలను బేఖాతరు చేస్తూ పోలీసులు ఇంకా వాహనాలను జప్తు చేస్తున్నారని ఒక బాధితుడు హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. అధికారులు ఉద్దేశపూర్వకంగానే కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారని పిటిషనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం... రాష్ట్ర డీజీపీ, హోం శాఖ కార్యదర్శి, అదనపు సీపీ, రవాణా శాఖ కమిషనర్ లకు నోటీసులు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాహనాలను ఎందుకు సీజ్ చేస్తున్నారో తెలపాలని, దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. అధికారుల వివరణను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు విచారణను జూన్ 19వ తేదీకి వాయిదా వేసింది. పెండింగ్ చలానాల విషయంలో పోలీసులు కేవలం చట్టపరంగా జరిమానా వసూలు చేయాలి

2లో..

## బెంగాల్‌లో

# రీపోలింగ్..

- ఆ రెండు నియోజకవర్గాల్లో హైటెన్షన్!
- పశ్చిమ బెంగాల్‌లోని 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్‌కు ఈసీ ఆదేశం
- ఎన్నికల అక్రమాలపై అందిన నివేదికలతో ఈ నిర్ణయం
- మగ్రాహాట్‌లో 11, డైమండ్ హార్బర్‌లో 4 బూత్‌లలో మళ్లీ పోలింగ్
- ఫల్టా నియోజకవర్గంలోనూ 30 బూత్‌లలో రీపోలింగ్ జరిగే అవకాశం
- ఈవీఎం బటన్‌పై వచ్చిన ఫిర్యాదుతో ప్రత్యేక పరిశీలకుడి విచారణ



**పశ్చిమ బెంగాల్** పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఎన్నికల అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. మగ్రాహాట్ (పశ్చిమ్), డైమండ్ హార్బర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని శు క్రవారం ఆదేశించింది. పోలింగ్ రోజున ఈ కేంద్రాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని రిటర్నింగ్ అధికారులు, జనరల్ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 29న రెండో దశలో పోలింగ్ జరిగిన ఈ నియోజకవర్గాల్లో శుక్రవారమే రీపోలింగ్ జరగనుంది. రీపోలింగ్ జరగనున్న 15 బూత్‌లలో 11 మగ్రాహట్ (పశ్చిమ్) నియోజకవర్గంలో ఉండగా, మిగిలిన 4 డైమండ్ హార్బర్ పరిధిలో ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఇదే జిల్లాలోని ఫల్టా అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా దాదాపు 30 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ జరిగే అవకాశం ఉందని ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయ వర్గాలు సూచిస్తున్నాయి. ఫల్టాలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పేరు, గుర్తు పక్కన ఉన్న ఈవీఎం బటన్ పనిచేయడం లేదని వచ్చిన ఫిర్యాదులపై ఈసీఐ సమగ్ర విచారణకు ఆదేశించింది. ఈసీ నియమించిన ప్రత్యేక పరిశీలకుడు సుబ్రత్ గుప్తా స్వయంగా గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి, విచారణ జరిపారు. సుదీర్ఘ విచారణ అనంతరం, ఆయన ఫల్టాలోని

2లో..

# ఘోర ప్రమాదం...

**- ఆరుగురు మృతి**



హైదరాబాద్ శివార్లలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓఆర్ఆర్‌పై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదంలో చిన్నారులు, మహిళలు సహా మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కారులో ఏడుగురు వ్యక్తులు ఉండగా.. అందులో మిగిలిన ఒక్క వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం జరిగింది. శంషాబాద్ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్ 16 వద్ద ఆగివున్న లారీని వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో ఈ యాక్సిడెంట్ చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ఈ మృతుల్లో ఇద్దరు చిన్నారులు, మహిళలు ఉన్నారు. వేగంగా దూసుకువచ్చిన కారు.. ఆగి ఉన్న లారీ కిందికి చొచ్చుకుపోవడంతో.. ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాద తీవ్రతకు.. కారులో ఉన్న మృతదేహాలు

2లో..

## ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన

# మేడే గిఫ్ట్ ఇదే

- ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం అలవాటుగా మారిందని విమర్శ
- రూపాయి పాతాళానికి పడిపోతుంటే, సిలిండర్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయన్న కేటీఆర్
- కార్మికుల సంక్షేమం రేవంత్ రెడ్డికి పట్టడం లేదన్న కేటీఆర్
- రాహుల్ గాంధీ ఆటో ఎక్కితే, ఆ డ్రైవర్ తన రెండు ఆటోలు అమ్ముకున్నాడని వ్యాఖ్య



**హైదరాబాద్** ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అలవాటుగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 80 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా కమర్షియల్ సిలిండర్ గ్యాస్ ధరలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ మేడే కానుకగా హోటల్ కార్మికులకు ఇచ్చిన బహుమతి కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచడమేనని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో రూపాయి పాతాళానికి పడిపోతుంటే, సిలిండర్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని మండిపడ్డారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను కేటీఆర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. సిగాచీ పరిశ్రమలో కార్మికులు ప్రమాదంలో చనిపోతే వారికి ఇప్పటి వరకు పరిహారం అందలేదని అన్నారు. ఎన్నికలకు ముందు ఆయన దానవీర శూరకర్ణలా మాట్లాడారని, ఎన్నికలు అయ్యాక కుంభకర్ణుడిలా మారిపోయాడని వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని పరిస్థితి ఉన్నప్పుడు జేమ్స్ బాండ్‌లా బాండు పేపర్లు ఎందుకు రాసిచ్చారని ప్రశ్నించారు. హామీల గురించి అడిగితే బూతులు తిడుతున్నారని

2లో..

## ఫోన్ ట్యాపింగ్, సింగర్ మంగ్లీకి సంబంధించిన

# కేసులపై స్పందించిన కొత్త డీజీపీ

- ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ చివరి దశకు చేరుకుందన్న సీవీ ఆనంద్
- త్వరలో రెండో ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేస్తామని వెల్లడి
- తెలంగాణ పోలీసింగ్‌ను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని హామీ



హైదరాబాద్ రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు విచారణ చివరి దశకు చేరుకుందని, త్వరలోనే సిట్ రెండో ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేయనుందని తెలిపారు. ఈ కేసు ఎంత వరకు వచ్చిందో సమీక్ష జరిపిన తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. సీవీ ఆనంద్ ఈరోజు ఉదయం డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించారంటూ ముఖ్యమంత్రి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ పోలీసింగ్‌ను దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. విప్లవాత్మక మార్పులతో ఇప్పటికే తాము అగ్రస్థానంలో కొనసాగుతున్నామని, పోలీసింగ్ వ్యవస్థలో 'ఏఐ'ని తీసుకువస్తామని తెలిపారు. మహిళల భద్రత, చైల్డ్ అండ్ ఉమెన్ ట్రాఫికింగ్, డ్రగ్స్ దందాపై దృష్టి సారిస్తామని అన్నారు. పెరుగుతున్న నేరాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకుని, ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. నక్సలైట్ల నిర్మూలనకు గ్రేహౌండ్స్, ఎస్ఐబీ విభాగాలను సరైన రీతిలో ఉపయోగించుకుంటామని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను వివిధ రకాలుగా మోసం చేస్తున్నారని, అలాంటి నేరాలను అదుపు చేసేందుకు జిల్లాల వారీగా ఎస్పీలు కార్యాచరణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సింగర్ మంగ్లీ ఆరోపణలు ఎదుర్కొంటున్న మైక్రో ఫైనాన్స్ కేసుపై కూడా డీజీపీ స్పందించారు. ఈ కేసుకు సంబంధించి తనకు పూర్తి సమాచారం లేదని తెలిపారు. ఈ కేసుపై సమీక్ష జరిపిన తర్వాత చెబుతానని అన్నారు.

# వాణిజ్య సిలిండర్ ధరల పెంపు...

## ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం

- అంతిమంగా సామాన్యుడిపై భారం పడుతుందని ఆందోళన
- హోటళ్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులకు ఆర్థిక భారమన్న మంత్రి
- ఎన్నికల తర్వాత ధరల పెంపు మోసం చేయడమేనని వ్యాఖ్య



హైదరాబాద్ కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ ధరలు పెంచడం వల్ల ఆ ప్రభావం అంతిమంగా సామాన్యుడిపై పడుతుందని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఏకంగా రూ.993 పెంచారని, దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌లు, వీధి వ్యాపారులు, బేకరీలపై పెను భారం పడుతుందని అన్నారు. ఇది సామాన్యులకు ఆర్థిక భారమే అన్నారు. ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడమంటే ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు ఈరోజు భారీగా పెరిగిన విషయం తెలిసిందే.

2లో..

## అలర్ట్.. ఫోన్లలో బీప్ సౌండ్ వస్తే కంగారు పడకండి..




హైదరాబాద్ మొబైల్ వినియోగదారులకు శనివారం ఒక ముఖ్యమైన సూచన. ఉదయం 11:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:15 గంటల మధ్య మీ మొబైల్ ఫోన్లకు ఒక ప్రత్యేకమైన 'టెస్ట్ అలర్ట్' సందేశం రానుంది. ఈ సందేశం వచ్చే సమయంలో మీ ఫోన్ పెద్దగా బీప్ శబ్దం చేయడంతో పాటు వైబ్రేట్ అవుతుంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సమన్వయంతో, ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఈ పరీక్షను నిర్వహిస్తోంది. ఫోన్ స్క్రీన్‌పై వచ్చే సందేశాన్ని చదువుకోవాలని, అయితే దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు.దేశవ్యాప్తంగా అత్యవసర హెచ్చరికల వ్యవస్థను మరింత బలోపేతం చేసే చర్యల్లో భాగంగా ఈ ప్రయోగాత్మక పరీక్షను నిర్వహిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు (వరదలు, తుపాన్లు) లేదా

2లో..

RNI No. APTEL/2012/53127

# రైతు వారోత్సవాలను పండుగలా నిర్వహించాలి

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి
## మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి



కరీంనగర్:మే 01 (తెలంగాణ వాణి ప్రతినిధి) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పక్కడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పౌర సరఫరాలు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి మంత్రు లు తుమ్మల నాగేశ్వరరావు ఉత్తం కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఉన్నతాధి కారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,సంబంధిత శాఖల అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అమలు,నీట్ పరీక్ష నిర్వహణ, ధాన్యం కొనుగోలు,ప్రజావాణి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా స్థాయిఅ ధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపా రు.ఈ నేపథ్యంలో ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు.రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగా హన కల్పించడం,వ్యవసాయ ఉత్పత్తి పెంపు,ప్రభుత్వ పథకాల వినియోగాన్ని విస్తరించడం లక్ష్యంగా నిర్దేశిం చడం జరిగిందని తెలిపారు. 4వ తేదీన జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నేల నమూనాల సేకరణ చేపట్టి, వాటిని పరీక్షిం చి రైతులకు వారి భూమికి అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకునేందుకు మార్గదర్శకాలు అందించా లని, రైతు నమోదు చేపట్టాల ని తెలిపారు.5వ తేదీన ఉద్యాన పంటల ప్రోత్సాహం, నూనె గింజల పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచే చర్యలపై రైతులకు అవగాహన కల్పిం చాలని,విభిన్న పంటలను సాగు చేయడం ద్వారా ఆదాయం పెంపుపై దృష్టి సాధించేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. 6వ తేదీన రైతులకు తక్షణ, దీర్ఘకాలిక పంట రుణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో మౌలిక సదుపాయాలు, కనీస మద్దతు ధర విధానం, మార్కెట్ కమిటీ వినియోగంపై రైతులకు వివరించాలని, 7వ తేదీన ఆధునిక వ్యవసాయ పద్ధతులలో భాగంగా వ్యవసాయ డ్రోన్ ప్రదర్శనలు, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కుసుమ్ పథకంపై రైతులకు వివరించి, సౌర శక్తి వినియోగంపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. 8వ తేదీన పశుసంవర్ధక, మత్స్యశాఖల ఆధ్వర్యంలో పశువుల జాతి మెరుగుదల, చేపల ఉత్పత్తి పెంపు, వేసవి కాలంలో పశువుల సంరక్షణపై రైతులకు అవసరమైన సూచనలు అందించాలని, 9వ తేదీన నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో కాలువల శుభ్రపరిచే కార్యక్రమాలు, పొదల తొలగింపు, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించే విధానాలపై చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.రాబోయే సీజన్లో ధాన్యం ఉత్పత్తి అంచనా సుమారు 141 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉండగా ప్రభుత్వం 90 లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యాన్ని నిర్ణయించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జరుగగా, ఇప్పటి వరకు కనీస మద్దతు ధర కింద రైతులకు 581 కోట్ల 72 లక్షల రూపాయల చెల్లింపులు జరిగాయని తెలిపారు. ధాన్యం సేకరణ లక్ష్యాన్ని సాధించేందుకు ట్యాబ్ ఎంట్రీలు, రవాణా, కార్మికుల అందుబాటు, గోనె సంచుల సరఫరా, హార్వెస్టర్ యంత్రాల వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తూ సకాలంలో ధాన్యం సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లాలలోని రైస్ మిల్లుల సామర్థ్యం, మొక్కజొన్న కొనుగోళ్ల పరిస్థితులపై సమీక్షించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరాటంకంగా కొనసాగేందుకు ఆయా జిల్లాల కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఉపాధి హామీ పథకం కింద కూలీల సమీకరణను మరింత బలోపేతం చేయాలని, పనితీరు తక్కువగా ఉన్న మండలాలు, గ్రామ పంచాయతీలను ప్రత్యక్షంగా సందర్శించి పర్యవేక్షణ చేపట్టి, లక్ష్య సాధన దిశగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నమోదు చేసిన అన్ని క్రియాశీల కూలీలకు ఉపాధి కల్పించడం, ప్రతి నివాస ప్రాంతంలో పనులు ప్రారంభించడం, వేసవి దృష్ట్యా ప్రతి పని ప్రదేశంలో నీడ, తాగునీరు, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు.

ప్రతి గ్రామ పంచాయతీ పనుల జాబితాలో కనీసం 20 కూలీ ఆధారిత పనులు ఉండేలా చూడాలని, ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్ను నియమించి పర్యవేక్షణను బలోపేతం చేయాలని తెలిపారు. కూలీల హాజరు, పనితీరు మెరుగుపర్చడానికి ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి, పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. గ్రామపంచాయతీ స్థాయిలో సర్పంచ్ సమక్షంలో క్రియాశీల కూలీలతో సమావేశాలు నిర్వహించి, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ చర్యల ద్వారా ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలై, గ్రామీణ కూలీలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నోడల్ అధికారిగా రాజస్వ మండల అధికారిని నియమించి ప్రజావాణి కార్యక్రమ నిర్వహణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరించిన 30 రోజులలోగా పరిష్కరించాలని, లేనిపక్షంలో తిరస్కరణ, అందుకు గల కారణాలతో దరఖాసుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత వివరాలను పోర్టల్ లో నమోదు చేసి రసీదు అందించాలని, దరఖాస్తుదారులు ప్రజావాణి పోర్టల్ లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, కుర్చీలు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.

ఈ నెల 3న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ విధానం ద్వారా తీసుకోవడం జరుగుతుందని, పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి డిజిటల్ పరికరాలు అనుమతించడం జరగదని, పరీక్ష రాసే అభ్యర్థుల తనిఖీ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రశ్నపత్రాల రవాణాపై పోలీస్, రెవెన్యూ, తపాలా శాఖల అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు చేపట్టాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం.ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓ.ఆర్.ఎస్., అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కొరకు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

జనగణన అధికారి భారతి హోళ్ళికేరి మాట్లాడుతూ జనగణన - 2027లో భాగంగా మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గడన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీ వరకు జరగనున్న స్వీయ గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఇందుకుగాను అవసరమైన సామాగ్రి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని, 95 శాతం కేటాయించిన ప్రకారంగా అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, యువత స్వీయ గణన చేసుకునేలా అవగాహన కల్పించాలని, టామ్ టామ్, దినపత్రికలు, ఛానల్ ద్వారా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. 33 ప్రశ్నలకు సరైన సమాధానం అందించాలని, స్వీయ గణన ప్రక్రియ అనంతరం వచ్చిన సంఖ్యను భద్రపరచుకుని గణన అధికారులు ఇంటికి వచ్చిన సమయంలో అందించేలా ప్రజలకు వివరించాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే డి శ్రీనివాస్ రెడ్డి ఆర్డీవోలు కే మహేశ్వర్ రమేష్ బాబు సిపిఓ రామ్ దత్తారెడ్డి జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు జిల్లా మేనేజర్ రజనీకాంత్ జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి డిఆర్ డి ఓ శ్రీధర్ డిపిఓ జగదీశ్వర్ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో సెగలు పుట్టిస్తున్న "టీఆర్ఎస్"..

పాటలు తెలంగాణ ఉద్యమానికి ఎంతో ఊపు తెచ్చాయి. తన ఉద్యోగాన్ని వదులుకొని కుటుంబానికి కూడా సమయం ఇవ్వకుండా పూర్తి సమయాన్ని ఉద్యమం కోసం కేటాయించారు కవిత. తెలంగాణ జాగృతి పేరుతో ఆమె చేసిన పోరాటం తెలంగాణ ఉద్యమంలో గుర్తిండి పోయే ఘట్టం. ఇక తర్వాత కాలంలో నిజామాబాద్ ఎంపీగా, ఎమ్మెల్సీగా ఆమె పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారు. కానీ రాజకీయ కుట్రలు ఆమెను రాజకీయంగా దెబ్బతీశాయి. ఇక్కడ కెసిఆర్ ను , ఢిల్లీలో కేజ్రీవాల్ ను టార్గెట్ చేసిన బిజెపి కవితను జైల్లో పెట్టడంతో కథ మరో మలుపు తిరిగింది. ఈ మొత్తం రాజకీయ ప్రకంపనల్లో సుడిగాలిలా చిక్కి చివరకు గాయపడ్డ పులిలా బయటకు దూకింది. ఇక్కడే అసలు కథ ఆరంభమైంది..ెబ్బతిన్న పులిలా.. ఎన్నో నెలలు జైలు జీవితాన్ని అనుభవించిన కల్వకుంట్ల కవిత బయటకు వచ్చిన తర్వాత దెబ్బతిన్న పులిలా మారింది. అయితే దురదృష్టవశాత్తు సొంత పార్టీలో, సొంత కుటుంబంలో కూడా ఆయనకు ఆదరణ కరువైంది. పార్టీ వ్యవహారాలకు ఆమెను దూరంగా పెట్టడం, ఆస్తులపరమైన వివాదాలు తదితర అంశాలతో ఆదరణ కోల్పోయి విసిగి వేజారిన కల్వకుంట్ల కవిత బహిరంగంగానే తన అసంతృప్తిని వెళ్లగక్కుతూ కెసిఆర్ కు లేఖ రాశారు. ఈ క్రమంలో ఆమె పార్టీ నుంచి బహిష్కరించబడ్డారు. దీనితో దెబ్బతిన్న ఈ సింహం తనదైన ముద్రవేయాలని సంకల్పించుకుంది. ప్రజల్లో తనకు ఉన్న ఆదరణ ఏమిటో తెలుసుకోవాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగానే సొంత పార్టీ పెడతానని గత కొంతకాలంగా చెబుతూ వచ్చిన కవితకు కోర్టు నుంచి కూడా క్లీన్ చీట్ రావడంతో ఆమె మార్గం మరింత సుగమమైంది. ఇక ఎవరు చెప్పినా వినేది లేదు అంటూ పార్టీని పెట్టారు. అంతేకాకుండా తగ్గేదేలే అంటూ బీఆర్ఎస్ జారవిడుచుకున్న టిఆర్ఎస్ నే తన పార్టీకి నామకరణం చేశారు. న్యాయపరమైన వివాదాలు రాకుండా తెలంగాణ రాష్ట్ర సమితి అని పెట్టుకోకుండా తెలంగాణ రాష్ట్ర సేనగా నామకరణం చేసి తన తెలివితేటలను చాటుకున్నారు. దీనితో అభ్యంతరం కూడా వ్యక్తం చేయలేని పరిస్థితికి బీఆర్ఎస్ చేరిపోయింది. భారీగా హాజరైన జన సందోహం మధ్య మొత్తానికి మరో టిఆర్ఎస్ ఆవిష్కరించడం విశేషం.

## పెండింగ్ చలాన్ల పేరుతో మళ్లీ బండి జప్తు

తప్ప, వాహనాన్ని స్వాధీనం చేసుకునే హక్కు లేదని ఈ పరిణామం ద్వారా మరోసారి స్పష్టమైంది.

## బెంగాల్‌లో రీపోలింగ్..

30 బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని సిఫార్సు చేసినట్లు సమాచారం. త్రం రీపోలింగ్ జరపాలని బీజేపీ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 29న పోలింగ్ జరగడానికి ముందు నుంచే ఇక్కడ తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మద్దతుదారుల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పోలింగ్ రోజున కూడా అక్కడక్కడా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి.

## అలర్ట్.. ఫోన్లలో బీప్ సౌండ్ వస్తే
# కంగారు పడకండి..

ఇతర అత్యవసర పరిస్థితులు సంభవించినప్పుడు, అతి తక్కువ సమయంలో లక్షలాది మందికి సమాచారాన్ని చేరవేయడం దీని ఉద్దేశం. ఈ వ్యవస్థ ద్వారా నెట్‌వర్క్ జాప్యం లేకుండా నేరుగా వినియోగదారుల మొబైల్ స్క్రీన్‌పైకి హెచ్చరికలను పంపవచ్చు. ఇది కేవలం ఒక సాంకేతిక పరీక్ష మాత్రమే అధికారులు తెలిపారు. బైల్ నుంచి వచ్చే శబ్దాలు లేదా సందేశాలు చూసి భయపడ వద్దని అధికారులు సూచిస్తున్నారు. ఈ అలర్ట్ వచ్చినప్పుడు మీరు ఎటువంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ అధునాతన హెచ్చరిక వ్యవస్థ భవిష్యత్తులో ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు వెల్లడించారు. కాబట్టి శనివారం ఉదయం మీ ఫోన్ మోగితే అది మీ రక్షణ కోసం జరుగుతున్న పరీక్షగా భావించాలని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

## ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన మేడే గిఫ్ట్ ఇదే

ధ్వజమెత్తారు. తాను ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ ఎలా ఎంతోమంది ముఖ్యమంత్రులను చూశానని, కానీ రేవంత్ రెడ్డి లాంటి సీఎంను చూడలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ఎలాగూ మరోసారి ముఖ్యమంత్రి కాబోరని, కానీ ఉన్నన్నాళ్ళైనా నాలుగు మంచి పనులు చేస్తే బాగుంటుందని హితవు పలికారు. కార్మికులు అంటే రేవంత్ రెడ్డికి లెక్కలేదని అన్నారు.

### రాహుల్ గాంధీ అడుగు పెడితే ఉన్న ఆటోలు అమ్ముకున్నాడు

తాను కొన్ని కొన్ని నెలల క్రితం పార్టీ కార్యాలయం వద్ద కారు అందుబాటులో లేకపోవడంతో మస్రత్ అలీ అనే వ్యక్తి ఆటోను ఎక్కానని తెలిపారు. ఆ సమయంలో ఆయనతో మాట్లాడానని, ఆయన చెప్పిన విషయాల విని ఆందోళన చెందానని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇదే మస్రత్ అలీ ఆటోను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్కారని, ఆ సమయంలో అతనికి రెండు ఆటోలు ఉండేవని చెప్పారు. రాహుల్ గాంధీ ఎక్కిన తర్వాత ఆయన తన ఆటోలను అమ్మేసుకుని కిరాయి ఆటో నడుపుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కొందరి అడుగు అలా ఉంటుందని రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు.

## సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

**సికింద్రాబాద్.** తమ డిమాండ్లను నెరవేరుస్తానని ప్రభుత్వం హామినిచ్చిన నేపథ్యంలో మేడే సందర్భంగా నేడు జూబ్లీ బస్ స్టేషన్ వద్ద ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు ఆర్టీసీ కార్మికులు పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల శ్రమ, సేవలను గుర్తించి వారి హక్కుల పరి రక్షణ, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు చేస్తున్న కృషి ద్వారా మరొక్కసారి రుజువు చేసిందని స్పష్టం చేశారు.

## వరి కోనుగోలులో పాత విధానామే పాటించాలి

**సికింద్రాబాద్** బోయిన్ పల్లిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో పాల్గొన్న సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వరి కొనుగోలు విధానంలో పాత విధానాన్నే పాటించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రవేశ పెట్టిన ఆన్ లైన్ విధానం వలన రైతులు అష్టకష్టాలు పడుతున్నారని తెలిపారు.

ఇప్పటికే రాష్ట్రంలో అత్యధికంగా 64లక్షల టన్నుల ధాన్యం పండించారని, ఆన్ లైన్ ద్వారా కేటాయించిన మిల్లుల వద్దకు వెళితే కనుగోలు చేయకుండా లేనిపోని అభ్యంతరాలు తెలుపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్రం పాత విధానాన్ని అమలు చేయాలని ఆదేశించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పూనుకొని సమన్వయం చేసుకొని ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాత్సారం చేస్తే కష్టపడి పండించిన ఆ రైతులకు ఆత్మహత్యలే శరణమయ్యే పరిస్థితులు ఏర్పడతాయని హెచ్చరించారు

## జైశ్రీరామ్ నినాదాలతో దద్దరిల్లిన కుషాయిగూడ

**మేడ్చల్** మేడ్చల్ జిల్లా: కుషాయిగూడ బస్టాండ్ లో 54 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు.

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మేడ్చల్ ఎమ్మెల్యే మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు.విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన వేద పండితులు దేవీ ఉపాసకులు బ్రహ్మశ్రీ చిట్టి రామకుమార్ శర్మ, వేద పండితులు ప్రతిష్టాపన ఆచార్యులు బ్రహ్మశ్రీ నిష్ఠల రామకృష్ణ శర్మ, శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, శ్రీరామ సేవా తత్పరులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త జ్యోతిష్య పండితులు సౌమిత్రి వేణుగోపాలాచార్యులు బ్రహ్మోత్సవమున బ్రహ్మశ్రీ ఆర్. శివ కార్తీక్ శాస్త్రి వైదిక నిర్వాహణలో జయ మహోత్తర యంత్ర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**హైదరాబాద్** పెండింగ్‌లో ఉన్న కార్మికుల జీతాలను వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని, దానికి సంబంధించిన జీవోను ముందుకు తీసుకువెళ్లాలని ఎమ్మెల్సీ కోదండరాం కోరారు. ఈ మేరకు మే డే సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు.

అనంతరం మాట్లాడుతూ కార్మిక దినోత్సవాన్ని మహిళా కార్మిక దినోత్సవం గానే పరిగణించాలి.ఈ పోరాటాలు అన్ని మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని, శ్రమ దోపిడిని వారిని కాపాడే లక్ష్యంతో ప్రారంభమై తరువాత కార్మికులందరికీ దినోత్సవంగా రూపాంతరం చెంది ప్రపంచం అంతటా కూడా మేడే నిర్వహిస్తున్నారు.

## సిరిసిల్ల వాసుల మృతి పట్ల బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపిన వినోద్ కుమార్



హైదరాబాద్ (తెలంగాణ వాణి) హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సిరిసిల్ల పట్టణా నికి చెందిన ఆరుగురు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తు లు మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ.బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ రోడ్డు ప్రమాదం తనను తీవ్రంగా కలిచి వేసిందని వినోద్ కుమార్ అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన సిరిసిల్ల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ సోదరుడు బొల్లి రాజు కుటుం బీకులు ఆరుగురు రోడ్డు ప్రమాదంలో చనిపోవడం అత్యంత భాధాకరమని వినోద్ కుమార్ అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు వినోద్ కుమార్ ప్రగాఢ సాను భూతిని సంతాపాన్ని తెలిపారు.

## ఐదో తేదీన జాబ్ మేళా పోస్టర్ విడుదల

### నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి
### కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ (తెలంగాణ వాణి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99వ రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు మే 5వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహిం చనున్నట్లు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు.నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం కలెక్టర్ తన కార్యాలయంలో టాస్క్, ఎంప్లాయిమెంట్, ఇండస్ట్రియల్, స్పోర్ట్స్ శాఖల అధికారుల సమక్షంలో జాబ్ మేళా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని నిరుద్యో గ యువతీ యువకులు తమ ప్రతిభను ప్రదర్శించి మంచి ఉద్యోగాలను పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధి కల్పనా అధికారి తిరుపతి రావు అధికారులు తదితరు లు పాల్గొన్నారు

## ఘోర ప్రమాదం..

అందులోనే చిక్కుకుపోయాయి. వారిని బయటికి తీసేందుకు స్థానికులు, పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. లారీ వెనుక భాగంలో కారు ఇరుక్కుపోవడంతో.. దాని కింద మృతదేహాలు చిక్కుకుపోయాయి. ఈ ప్రమాదంలో మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా.. అతడ్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగినట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు.ఇక అక్కడికి చేరుకున్న పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది అతికష్టం మీద మృతదేహాలను ఆ కారు నుంచి బయటికి వెలికి తీశారు. ప్రమాద సమయంలో కారులో మొత్తం ఏడుగురు వ్యక్తులు ఉన్నారు. వారిలో ఆరుగురు అక్కడే చనిపోగా.. మిగిలిన ఒక్క వ్యక్తి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. అయితే అతి వేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షుల ద్వారా తెలుస్తోంది.

## మంగ్లీ బాధితులకు వెంటనే న్యాయం చేయాలి

**హైదరాబాద్**మైక్రో ఫైనాన్స్ స్కాంలో సింగర్ మంగ్లీ బాధితులకు వెంటనే న్యాయం చేయాలని జనసేన రాష్ట్ర నాయకుడు సంపత్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓయూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగ్లీతో తాను సెటిల్మెంట్ చేసుకున్నానని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవాలను కొట్టి పారేశారు. కొంతమంది తనపై బురదజల్లేందుకు యత్నిస్తున్నారని, తాను మొదటి నుంచి బాధితుల పక్షాన పోరాడుతున్నానని, ఇప్పటికీ కూడా బాధితుల పక్షాన నిలబడుతున్నానని స్పష్టం చేశారు. బాధితులు ఆందోళన గురై ఆత్మహత్యలకు పాల్పడకుండా, స్థానిక పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేయాలని కోరారు. ఇప్పటికైనా మంగ్లీ స్పందించి మైక్రో ఫైనాన్స్ స్కామ్ లో మోసపోయిన బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఆస్మాన్ ఘడ్‌లో అంబెద్కర్, జగ్జివన్ రామ్‌ల
# విగ్రహాల ఆవిష్కరణ

**మలక్పేట** అస్మాన్ ఘాట్ డివిజన్ హమాలీ బస్తిలో ఆస్మాన్ ఘాట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవులపల్లి శ్రీనివాస్, చుంచు రాజు, ప్రభాకర్, కృష్ణ, దేవేందర్, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాజీ డిప్యూటీ ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ జరిగింది, ఈ కార్యక్రమంలో లింగాల హరి గౌడ్, రమేష్ బిజెపి రాష్ట్ర నాయకులు కొత్తకాపు రవీందర్ రెడ్డి, లక్ష్మణ్ ఠాకూర్, నందు, నరసింహ, ప్రభాకర్, నవీన్ పట్వాలి,మరియు నిర్వహణ కమిటీ సభ్యులు బస్తీ వాసులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి కమిషనర్‌గా సుమతి

**మల్కాజ్ గిరి** మల్కాజిగిరి కమిషనరేట్ నూతన కమిషనర్ గా బి.సుమతి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి మాట్లాడుతూ మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ కి మంచి శాంతియుత కమిషనరేట్ గా పేరు ఉంది దాన్ని అలాగే నిలబెడతానన అన్నారు. మొదటి మహిళా కమిషనర్ గా నియమితం అవ్వడం ఆనందంగా ఉంది. ప్రభుత్వానికి నాపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. టెక్నాలజీ సాయంతో క్వాలిటీ పోలీసింగ్ చేస్తామని అన్నారు. మల్కాజిగిరి కమిషనరేట్ లో మోస్ట్ ఇంపార్టెంట్ ఇష్యూ ట్రాఫిక్ మేనేజ్మెంట్ అని తెలుస్తోంది, దాన్ని నియంత్రిస్తాము. సైబర్ క్రైంట్స్ నేరాలు కూడా చాలా ఉన్నాయని తెలుస్తోంది , సైబర్ క్రైమ్ నేరాలు పట్ల రిపోర్టింగ్ మరియు రెస్పాన్స్ కూడా పెంచుతామని అన్నారు.

# జాతీయ స్థాయిలో యూనివర్సల్ స్కూల్ విద్యార్థి



పెద్దపల్లి :మే,1 (తెలంగాణ వాణి ప్రతినిధి ) జగిత్యాల జిల్లా మల్యాల వేదికగా ఏప్రిల్ 19న తెలంగాణ సెప్టోబాల్ అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడల్లో యూనివర్సల్ స్కూల్ కి చెందిన విద్యార్థి సిహెచ్ . సాయి చరిత్,జాతీయ స్థాయి కి ఈ నెల 5-05-2026 నుండి 7-5-2026 వరకు గ్లోబల్ స్కూల్ హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటున్నాడు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మొహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్, పి ఈ టి సంతోష్ విద్యార్థులని అభినందించారు.

# ఘనంగా మే డే వేడుకలు



హుస్నాబాద్ మే 01 (తెలంగాణ వాణి ఆర్ సి) హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవనంలో 141వ, మే డే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిల కుమారస్వామి, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, పొదిల కనుకస్వామి, వంగౌజు భాస్కర్, శివరాత్రి మల్లయ్య,పెద్ది నిర్మల, దొంతరబొయిన రజిత, దొంతరబొయిన రాజవ్వ, దండుగుల ఎల్లయ్య తగురం స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్లో

# ధాన్యం కుప్ప దగ్ధం




మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం: 1: (తెలంగాణ వాణి ప్రతినిధి) మెదక్ జిల్లాలోని హవేలీ ఘనపూర్ మండలంలోని సర్దన గ్రామంలో రాత్రి వేళలో ఐకెపి వద్ద కొనుగోలు సెంటర్ యందు గొల్ల రాకేష్ అను రైతు వడ్ల సెంటర్లో వడ్లు ఎండబోసి కుప్పచేసి దానిపై నల్ల టాపర్ కప్పి ఉంచారు . రాత్రి వేళలో గ్రామంలోని గుర్తుతెలియని దొంగలు వడ్ల కుప్ప నుండి సుమారు 20 బస్తాల ధాన్యం దొంగలించినట్లు రైతు గొల్ల రాకేష్ తెలియజేశారు . అంతేకాకుండా వడ్లకుప్పను తగలబెట్టారు . వడ్లపై కపియుంచిన టాపర్ కాలిపోవడం జరిగింది . ఇట్టి విషయాన్ని ఐకెపి సెంటర్ నడుపుతున్న ఇంచార్జ్ గౌరై గంగారంకు తెలియజేశారు. ఇట్టి దొంగలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతు గొల్ల రాకేష్ కు న్యాయం చేయాలని కోరారు

# ఏఐటీయూసీ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



కొండాపూర్ (తెలంగాణ వాణి) కొండాపూర్ డివిజన్లో మెహబూబ్ యూసుఫ్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బోనాల మహేష్ లడ్డా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జీవన్, ఇస్మాయిల్, అజీమ్,బలరాం, తుకారాం, అఖిల్, ప్రసాద్, చందు, మజర్, అఫ్జల్, అప్సర్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోనాల మహేష్ లడ్డామాట్లాడుతు కొండాపూర్ ఆటో యూనియన్ సభ్యులందరికీ అతి త్వరలోనే హెల్త్ కార్డు అందజేస్తామని హామీ ఇచ్చారు.

# ఉచిత ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, మే 01 : (తెలంగాణ వాణి ప్రతినిధి) తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్న ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాందేవ్ వాడ లో గల షెడ్యూల్డ్ కులాల వసతి గృహంలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఫౌండేషన్ కోర్సును కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ప్రారంభించారు. ఇప్పటివరకు 10 బ్యాచ్ లలో 800 మందికి శిక్షణ అందించగా, వారిలో 199 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని ఎస్సీ స్టడీ సర్కిల్ నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం 11వ బ్యాచ్ లో 93 మంది ఫౌండేషన్ కోర్సులో చేరారని, వీరికి ఐదు నెలల పాటు ఉచిత భోజన వసతి సదుపాయాలతో నాణ్యమైన శిక్షణ అందించడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలు, బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. వారి విద్యాభివృద్ధికి కూడా ఎనలేని ప్రాధాన్యతనిస్తూ, పోటీ పరీక్షలలో ప్రతిభను కనబర్చి ఉద్యోగ అవకాశాలు పొందేలా స్టడీ సర్కిల్స్ ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూరుస్తూ ఉచితంగా శిక్షణ అందిస్తోందని అన్నారు. ఈ అవకాశాన్ని సరైన విధంగా వినియోగించుకుంటే, ఆశించిన విధంగా ప్రభుత్వ కొలువు దక్కించుకోవచ్చని, భవిష్యత్తు ఎంతో బాగుంటుందని హితవు పలికారు. సమయాన్ని వృధా చేయకుండా, గట్టి సంకల్పంతో కృషి చేయాలని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు చేసుకుంటూ ఏకాగ్రతతో కష్టపడి చదవాలని కర్తవ్యాన్ని బోధించారు. ఆంగ్లంలో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సూచించారు. వివిధ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల కాకముందు నుండే పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని మార్గనిర్దేశం చేశారు. అంతకుముందు కలెక్టర్ వసతి గృహంలోని గదులు, కిచెన్ తదితర వాటిని సందర్శించి భోజన, వసతి సదుపాయాలు పరిశీలించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థుల కోసం పోటీ పరీక్షలకు ఉపయోగపడే అన్ని రకాల బుక్స్ అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రజిత, సహాయ అధికారి రాజ గంగారాం, స్టడీ సర్కిల్ డైరెక్టర్ దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.




## పోరాటాలతో సాధించుకున్న కార్మికుల హక్కులను

# కాపాడుకోవాలి సీపెల్లి రవీందర్

ధర్మారం: మే 01 (తెలంగాణ వాణి ) అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా ధర్మారం మండలంలోని ధర్మారం, మల్లాపూర్, కొత్తూర్, దొంగతుర్తి గ్రామాలలో సిఐటియుసి, ఏఐటీయూసీ, సిపిఐ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు జరుపుకున్నారు. ధర్మారంలో సిఐటియు అధ్యక్షుడు మేడవేణి రాయలింగు, మల్లాపూర్ లో ఏఐటీయూసీ అధ్యక్షులు నిమ్మ రాయలింగు, దొంగతుర్తి లో సిఐటియుసీ అధ్యక్షులు ఎలిగేటి గంగయ్య, కొత్తూరులో జిల్లా ఉపాధ్యక్షులు కూనమల్ల అశోక్ ఆధ్వర్యంలోఎర్రజెండాలను ఎగురవేసారు.కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన కార్మికులకు నివాళులు అర్పించారు.

అనంతరం సి.పెల్లి రవీందర్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం చికాగో పోరాట స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ నాయకులు వేడుకలు నిర్వహించారు. మల్లాపూర్ గ్రామంలో సిపిఐ నాయకులు అసోద మల్లేశం అమరులైన కార్మికులను ఉద్దేశించి పాటలు పాడారు.కార్మిక చట్టాలను రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ నాయకులు నిరసన తెలిపారు. రోజుకు 8:00 పని దినం కోసం పోరాడి విజయం సాధించుకున్న రోజు మేడే అని రవీందర్ అన్నారు. కార్మికుల పోరాటాలు, త్యాగాలు, హక్కులను స్మరించుకునే రోజు మేడే అన్నారు.1886 లో చికాగోలో కార్మికులపై జరిగిన కాల్పుల జ్ఞాపకార్థం ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలో 1923 నుండి ఈరోజు ను సెలవు దినంగా పాటిస్తున్నారని అన్నారు. మన దేశంలో 50 కోట్ల మంది ఉన్న కార్మిక వర్గంలో 45 కోట్ల మంది అసంఘటిత కార్మికులని, వీరిలో అత్యధికముగా దళితులు,స్త్రీలు, మైనార్టీలు ఉన్నారని పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలు కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా అమలు చేస్తున్నదని కార్మిక చట్టాలు యధావిధిగా అమలు కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని రవీందర్ కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మారం నుండి నాయకులు దాగేటి ఉదయ్ యాదవ్, పొన్నం రాయమల్లు, ఓరెమ్ చిరంజీవి, సోగాల తిరుపతి,కాంపెల్లి రాజేశం, దోనూరి రాజమౌళి, దేవి రాజలింగు, దొంగతుర్తి నుండి గొట్టే లింగయ్య, పుట్ట కొమురయ్య, లైసటట్టి రమేష్, దొంతు లక్ష్మీనారాయణ, మల్లాపూర్ నుండి కుమ్మరి బక్కరామయ్య, అసోద మల్లేశం, అసాద రాయనర్సయ్య, మల్లాపూర్ సర్పంచ్ మంద శ్రీనివాస్, ఉప సర్పంచ్ నేరెళ్ల మధు, ఏఎంసీ డైరెక్టర్ గంధం మహిపాల్, కొత్తూరు నుండి బొల్లారపు రమేష్, భూక్య ఆంజనేయులు, కాంపల్లి పోచయ్య తోపాటు కార్మికులు పాల్గొన్నారు.





## ఎర్రగుంటపల్లి గ్రామంలో

# కార్మిక దినోత్సవం వేడుకలు

### జెండా ఆవిష్కరించిన గ్రామ శాఖ అధ్యక్షులు చిట్యాల మహేందర్

కోహెడ (తెలంగాణ వాణి విలేకరి) మే డే సందర్భంగా శుక్రవారం రోజున సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో హమాలీ సంఘం "ఏఐటియుసి"ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిట్యాల మహేందర్ కార్మికులతో కలిసి డప్పు చెప్పులతో ర్యాలీతీసి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గంప భాగ్యలక్ష్మి ముత్యం ర్యాలీలో పాల్గొని జెండా వద్దకు వచ్చి కొబ్బరికాయ కొట్టి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఈరోజు కార్మికులకు పండుగ రోజు అని ఎందుకంటే గతంలో 1889లో చికాగో నగరం అమెరికాలో కార్మికులు పని గంటలకు కోసం పోరాడి ఎంతోమంది అక్కడ రక్తం చిందించిన పరిస్థితి ఉండే ఆ రోజుల్లో కార్మికులు 14 గంటలు పనిచేసే అవకాశం ఉండేది పొద్దున 8 గంటలకు పనికి పోతే రాత్రి 10,11, గంటలకు ఇంటికి వచ్చేవారు. ఆ రోజుల్లో కార్మికులందరూ కులమతాలకు అతీతంగా మూడు రోజులపాటు సమ్మె చేస్తే అక్కడే కార్మికులు ఎంతో మంది పోలీస్ కాల్పుల్లో చనిపోయిన పరిస్థితి చనిపోయిన కార్మికుల రక్తం మరకల బట్టలను పైకెత్తి ఎర్రజెండాగా మార్చిన చరిత్ర రక్తం మరకలతో తడిచిన జెండా ఈరోజు ఎర్రజెండాగా మారింది అని అన్నారు.ఈరోజు కార్మికులందరూ మేడే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆరోజు చేసిన పోరాటం వల్ల ఈరోజు 8 గంటల పని దినం మనకు ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిట్యాల సతీష్ కుమార్, వార్డు సభ్యులు గొల్లన రాజు, చిట్యాల రవీందర్, మాజీ సర్పంచ్ నాగు మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి సుధాకర్, గంప ముత్యం, బిఆర్ఎస్ నాయకులు నాగు రవీందర్, శాతవేణి పోషయ్య, రామస్వామి, గంప రమేష్, చిట్యాల సతీష్, నాగు నరేష్, చిట్యాల శంకర్, సంపత్, రాజమల్లు, రమేష్, రాజు రమేష్, చంద్రయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# కార్మికులు కలిసికట్టుగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి.

### కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి.



హుస్నాబాద్ మే 01 (తెలంగాణ వాణి ఆర్ సి) అంతర్జాతీయ కార్మికుల సంఘాల దినోత్సవ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని తూపుడు బండ్ల హమాలీ కార్మిక సంఘం, పందిల్ల గ్రామంలోని స్వయంకృషి హమాలీ కార్మిక ఆధ్వర్యంలో మేడే వేడుకలకు వివిధ సంఘాల గౌరవ అధ్యక్షులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి హాజరై జెండా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కారించడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందినాయని అన్నారు. కార్మికులు ఐక్యతతో ఉంటేనే సమస్యలు సాధించుకోవచ్చునని అన్నారు.స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ కార్మికులకు పని తగ్గట్టు వేతనం లభించడం లేదని, ప్రభుత్వాలు కార్మికులకు న్యాయం చేస్తున్నాం అని ప్రచారాలు చేసుకోవడంమే తప్ప ఆచరణలో చూపించడం లేదని,కార్మికులతో అనేక కంపెనీలలో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని, రోజుకు 12 గంటల పని విధానాన్ని కొనసాగి స్తున్నారని, వారి పై చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. పని గంటలు తగ్గించాలని కోరుతూ కార్మికులు అనేకమంది పోరాటాలు ప్రాణ త్యాగలు చేసి సాధించినారని, రానున్న రోజుల్లో కుడా కార్మికులు అందరూ ఐక్యంగా ఉండి సమస్యల పై పోరాటాలు నిర్వహించాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మేకల వికాస్ యాదవ్, దొంతబోయిన శ్రీనివాస్, కార్మిక సంఘ నాయకులు అవర్ల రాజయ్య, బిక్షపతి, మల్లేశం,మల్లయ్య, రాజయ్య,సాయిలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో

# సమ్మర్ క్యాంప్ ప్రారంభం




ధర్మారం :మే 01 (తెలంగాణ వాణి )మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రచ్చపల్లిలో మే 1 నుండి మే 31-2026 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. గత సంవత్సరం ప్రభుత్వం సమ్మర్ క్యాంప్ నిర్వహించగా, ఈ సంవత్సరం ప్రభుత్వం నుండి అలాంటి కార్యక్రమం లేదు. విద్యార్థులు వేసవి సెలవుల్లో విజ్ఞానాన్ని మరచిపోకుండా, ముఖ్యంగా సీ గ్రేడ్ విద్యార్థులు నేర్చుకునేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులసమావేశంలో చర్చించారు.ఈ నేపథ్యంలో తల్లిదండ్రుల సహకారంతో పాటు ప్రధానోపాధ్యాయులు వంశీ మోహనాచార్యులు స్వయంగా కొంత నిధులు సమకూర్చి విద్యా వాలంటీర్ను నియమించి క్యాంప్ నిర్వహిస్తున్నారు. క్యాంప్ ముఖ్యాంశాలు వ్యవధి మే1 నుండి మే 31-2026 వరకు బోధించే అంశాలు గణితం, తెలుగుతో పాటు కంప్యూటర్ వేదిక్ మ్యాథ్స్పై ప్రత్యేక శిక్షణఇవ్వనున్నారు.నిర్వహణ విద్యా వాలంటీర్ వివి లక్ష్మణ్ రోజూ, ప్రధానోపాధ్యాయులు వంశీ మోహనాచార్యులు, సంపత్ స్వచ్ఛందంగా రోజు విడిచి రోజు తరగతులు తీసుకుంటారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వంశీ మోహనాచార్యులు మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాల్లో 100 శాతం సాధించడమే మా లక్ష్యమని పిల్లల భవిష్యత్తు కోసం మేము, తల్లిదండ్రులు కలిసి ఈ కార్యక్రమం చేపట్టామనితెలిపారు. కాగా విద్యార్థుల భవిష్యత్తుకు వేసవిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న వంశీ మోహన చార్యులు ను అధికారులు నాయకులు గ్రామస్తులు మండల ప్రజలు అభినందిస్తున్నారు.

# కష్టం చేసే ప్రతి కార్మికుడికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలి.

**ఏఐఐఈఏ యూనియన్ అధ్యక్షులు ఎస్ అశోక్ కుమార్.**



హుస్నాబాద్ మే 01 (తెలంగాణ వాణి ఆర్ సి) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక ఎల్ఐసి ఆఫీసులో ఏఐఐఈఏ యూనియన్ అధ్యక్షులు ఎస్. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని, కష్టం చేసే ప్రతి కార్మికుల్ని ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని మే డే స్ఫూర్తితో ఐక్యంగా పోరాడాలని అధ్యక్షులు అశోక్ కుమార్ తోటి కార్మికులను కోరారు.జండా వందనం కార్యక్రమానికి వెంకట్రారాజం,.సదాశివరెడ్డి, శ్రీకాంత్, కిషన్,రమేష్ తదితర కార్మికులు పాల్గొని విజయవంతం చేసినారు.

# జిల్లా లో పనిచేస్తున్న డీసీఆర్బీ సిఐకి డిఎస్పీ గా పదోన్నతి .

**పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



జగిత్యాల: మే 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)జిల్లా పోలీస్ శాఖలో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ కు పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన శ్రీనివాస్ ను జిల్లా ఎస్పీ అభినందించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ శాఖలో పని చేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా రక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.

# అనుమతులు లేకుండా అక్రమ బోర్ వేస్తే కఠిన చర్యలు తప్పవు



మేడ్చల్ జిల్లా (తెలంగాణ వాణి) మే 01: అనుమతులు లేకుండా అక్రమ బోరు వేస్తే కఠిన చర్యలు తప్పవని కాప్రా రెవెన్యూ అధికారులు తెలియజేశారు. శుక్రవారం కాప్రా ఈశ్వరిపూరి కాలనీ లో అనుమతులు లేకుండా అక్రమంగా బోర్ వేస్తున్న విషయం హైడ్రా ద్వారా తెలుసుకున్న కాప్రా రెవిన్యూ అధికారులు రంగంలోకి దిగిన కాప్రా తహశీల్దార్ బైరెడ్డి వారి సిబ్బంది ఆర్. ఐ స్వర్ణ లత రెడ్డి జి.పి.ఓ సురేష్ నీ అప్రమత్తం చేయగా వారు ఘటనా స్థలానికి చేరుకొని బోర్ వేస్తున్నా వాహనం (బాలాజీ బోర్ వెల్స్ టీ ఎస్ 05 ఈ ఎల్ 4149) సీజ్ చేసి కార్యాలయానికి తరలించారు అలాగే అనుమతులు లేకుండా అక్రమ బోర్లు ఎవరు వేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ చర్యలపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఆకతాయిల ఆగడాలకు చెక్..

**సైలెన్సర్లు మార్పు చేసిన వాహనాల సైలెన్సర్లు సీజ్**

**పటాన్‌చెరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అశోక్**




పటాన్ చెరు, మే 1, (తెలంగాణ వాణి రిపోర్టర్): బైక్ సైలెన్సర్లు మాడిఫై చేసి పెద్ద శబ్దాలతో ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తూ, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఆదేశానుసారం ఈ రోజు పటాన్ చెరు పట్టణంలో పటాన్ చెరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అశోక్, ఎస్ఐ ఆంజనేయులు, సిబ్బందితో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తూ శబ్ద కాలుష్యం కలుగ జేస్తున్న 7 వాహనదారులను గుర్తించి, మోటర్ వెహికిల్ చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. అలాగే ఆ వాహనాలకు అమర్చిన మాడిఫైడ్ సైలెన్సర్లను తొలగించారు. వాహనదారులు ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్లు ఉపయోగిస్తూ పట్టణ ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా శబ్ద కాలుష్యం సృష్టిస్తే సహించబోమని, అలాంటి వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పటాన్ చెరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అశోక్ తెలియ జేశారు.

# కేంద్రం ఇచ్చే నిధుల కోసం రేవంత్ రెడ్డి బిజెపిలో చేరాలి

**- గ్రామపంచాయతీ కార్మికులకు కూడా ప్రావిడెంట్ ఫండ్ కల్పించాలి - మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



జగిత్యాల: మే 01 (తెలంగాణ వాణి ప్రతినిధి) మున్సిపల్ సిబ్బంది లాగా గ్రామపంచాయతీ కార్మికులకు కూడా ప్రావిడెంట్ ఫండ్ కల్పించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వంతో కలిసి పని చేస్తేనే నిధులు వస్తాయని సర్పంచ్ లతో చెబుతున్నారని, పని చేస్తేనే నిధులు వస్తాయా లేకుంటే ఎలా వస్తాయని, కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని...కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రావాలంటే సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీ బీజేపీ పార్టీలో చేరాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామపంచాయతీ వద్ద మే డే దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత, మాజీ జడ్పీ వైస్ చేర్మెన్ హరి చరణ్ రావు లతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు సన్మానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు గ్రామ స్వరాజ్యం గ్రామ అభివృద్ధి పైన ఆధారపడి ఉందన్నారు. గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడంతోపాటు సరిపడా నిధులు సమకూర్చాలన్నారు.కేంద్ర ప్రభుత్వం నుండి 15వ ఆర్థిక సంఘం ద్వారా వస్తున్న నిధులు తప్ప గ్రామపంచాయతీలకు రాష్ట్రం నుండి నిధులు రావడం లేదన్నారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు వేతనాలు గ్రామపంచాయతీ ద్వారా చెల్లించడం వలన పంచాయతీలపై భారం పడుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి జరగడం లేదని, గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులకు వేతనాలు ప్రభుత్వం ద్వారా చెల్లించినట్లయితే స్థానిక సంస్థలపై భారం పడకుండా గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ రాష్ట్రాన్ని జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా గ్రామ పంచాయతీలకు నిధులు సమకూర్చారన్నారు. గత ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో పల్లెల్లో గ్రామాలలో వైకుంఠ దామాలు డంపింగ్ యార్డ్స్ చెత్త సేకరణకు ట్రాక్టర్లు హరితహారం పేరుతో చెట్లు నాటడం క్రీడ మైదానాలు నర్సరీలు ఏర్పాటు చేశారన్నారు.ఇప్పుడు వచ్చిన ఈ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలో మెరుగైన పాలన చేస్తుందనుకుంటే పాలన పక్కనపెట్టి కనీసం రైతులకు రైతుబంధు ఇవ్వడం లేదు రైతులు కల్లాలలో 15 రోజులు క్రితం నుండి దాన్యం పోసిన రిబ్బన్లు కట్ చేస్తున్నారే తప్ప అధికారులు ధాన్యం కొనడం లేదని అన్నారు.ఈ పాలనలో రైతుల పరిస్థితి రైతుల భవిష్యత్తు ఏంటి అని ప్రశ్న తలెత్తుతుందన్నారు. ఈ పరిపాలన ఇంకా ఎన్ని రోజులు భరించాలన్నారు. రేవంత్ రెడ్డి పోవాలి కెసిఆర్ రావాలి అని ప్రజలు కోరుకుంటున్నట్లు జీవన్ రెడ్డి తెలిపారు.

రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ లో వ్యవసాయ ఉత్పాద పంటలకు ప్రతి పంటకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పినట్లు వెల్లడించారు. రైతుబంధు సంవత్సరానికి 15000 ఇస్తామని రాహుల్ గాంధీ చెబితే ప్రజలు నమ్మినట్లు పేర్కొన్నారు. ఈ రేవంత్ రెడ్డి మాటలను ఎవరు నమ్మరు కానీ ఈ ప్రభుత్వం ప్రజలను రైతులను విస్మరిస్తున్నన్నారు. ఈ ప్రభుత్వంలో రాహుల్ గాంధీ మాట చెల్లుబాటు కావడం లేదన్నారు. ఈనెల 6 వ తేదీన వరంగల్లో ఈ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ పేరిట రైతులకు చేసిన హామీలు అమలవడం లేదని బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ రైతు సభ ద్వారా ఉద్యమం చేపడుతున్న నేపథ్యంలో ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలిగి రైతుల వడ్లు మొక్కజొన్న త్వరితగతిగా కొనాలని ఆశిస్తున్నట్లు జీవన్ రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వంతో కలిసి పని చేస్తేనే నిధులు వస్తాయని గ్రామాల సర్పంచ్ లతో చెబుతున్నారని, పని చేస్తే నిధులు వస్తాయా లేకుంటే ఎలా వస్తాయని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంది రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని. ..కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రావాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీ పార్టీలో చేరాలని హితవు పలికారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ద్వారా వేతనాలు చెల్లించబడితేనే గ్రామపంచాయతీలు బలోపేతం అవుతాయన్నారు. గ్రామాలలో సమస్యలలో మొదటి సమస్యలను గుర్తించే సమస్యను పరిష్కరించే అవకాశం గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఇవ్వాలన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గాలు సర్వ స్వతంత్రులని, గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని తొలగించే బాధ్యత ఎవరికి లేదన్నారు.

గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ఉప సర్పంచ్ కి చెక్ పవర్ ఉందని, గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పడిన కారణంగా డిజిటల్ కి గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వద్ద ఉండాలన్నారు.

# మొక్కజొన్న పంట దగ్ధం రైతులకు ప్రభుత్వం అండ



నిర్మల్ -కుబీర్:మే 01(తెలంగాణ వాణి ప్రతినిధి) నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని పార్డి(కె) గ్రామంలో విద్యుత్ షాక్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో 14 మంది రైతులకు చెందిన సుమారు 21 ఎకరాల పంట నష్టపోయింది. దగ్ధమైన పంటను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పరిశీలించారు. పంట కోత సమయానికి దగ్గరలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఎకరానికి సుమారు రూ.80 వేల వరకు నష్టం జరిగినట్లు అంచనా వేశారు.రైతులు ఆందోళన చెందవద్దని,ప్రభుత్వం తరపున సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రెవెన్యూ,వ్యవసాయ శాఖ అధికారులు నష్టంపై నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతున్నారని తెలిపారు.ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రికి మరోసారి వివరించి సహాయం అందేలా కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో అధికారులు,స్థానిక నాయకులు,బాధిత రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన వికలాంగులందరికీ వాహనాలు అందజేయాలి

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..**



నిజామాబాద్ మే 01: (తెలంగాణ వాణి ప్రతినిధి) అర్హులైన వికలాంగులందరికీ ప్రభుత్వం ప్రత్యేక వాహనాలు అందజేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మహిళ శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వికలాంగుల ప్రత్యేక వాహనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న బ్యాటరీ వాహనాలకు మోక్షం కలిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న అందరికీ వాహనాలు అందేలా చొరవ చూసుకోవాలన్నారు. తాను సైతం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు కలిసి లేఖను అందజేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కోసం అనేక పథకాలను అందజేస్తుందన్నారు. ప్రత్యేక పరికరాలతో పాటు రెండు లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పద్మ, ప్రాజెక్ట్ అధికారి సౌందర్య, కార్పొరేటర్లు స్రవంతి రెడ్డి, మఠం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, న్యాలం సునీత రాజు, మురళి జ్యోతి, శశాంక్, నాయకులు పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో పోరాటాల ఫలితం కార్మిక, కర్షక ఐక్యతకు చిహ్నం మేడే

**- సుభాష్ బొంకంటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**




ఉట్నూర్ మే : 01 (తెలంగాణ వాణి ) ప్రభుత్వ ఆసుపత్రి ఉట్నూర్ లో మేడే సందర్భంగా ఆసుపత్రి ఆవరణ లో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, ఉద్యోగులు పారిశుధ్య కార్మికులు, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ సిబ్బంది తో కలిసి మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ బొంకంటి మాట్లాడుతూ కార్మికుల పోరాటాల్లో నుంచి పుట్టింది మేడే. సర్వసంపదలు సృష్టించేది శ్రామిక వర్గం. శ్రమ జీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు కోసం సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది చికాగో నగరంలోప్రాణాలర్పించారు.మన దేశంలో మాత్రం బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం లో ప్రత్యేకంగా 8 గంటల పనిదినాలు, సమాన పనికి సమాన వేతనం అందరికీ సమాన హక్కులు కల్పించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, ఆత్రం భాను ప్రసాద్ జిల్లా అధ్యక్షుడు,

# మందమర్రి లో ఘనంగా మేడే వేడుకలు



మందమర్రి టౌన్ మే 01 (తెలంగాణ వాణి విలేకరి) మేడే సందర్భంగా శుక్రవా రం కార్మిక యూనియన్ ల కార్యలయాలతో పాటు, గనులపై జెండాలని ఆవిష్కరించి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా మందమర్రి పట్టణ ఐఎన్టియుసి ఆధ్వర్యంలో పాత బస్టాం డ్ సమీపంలో ఐఎన్టి యుసి పట్టణ అధ్యక్షుడు వడ్లకొండ రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐ ఎన్ టి యు సి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రాంశెట్టి నరేందర్ మాట్లాడుతూ చికాగోలో జరిగిన ఉద్యమ ఫలితంగా మేడే ఆవిష్క రణ జరిగిందని 16 గంటల పని విధానానికి వ్యతిరేకంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించి నేడు ప్రపంచ కార్మికులకు ఎనిమిది గంటల పని విధానాన్ని ఆవలంబింప జేసిన ఘనత ఆనాటి చికాగో అమరవీరులదని అన్నారు.అదేవిధంగా స్థానిక ఏ ఐ టి యు సి, సి ఐ టి యు, ఎచ్ ఎం ఎస్ కార్యలయాలలో యూని యన్ నాయకులు జెండా లను ఆవిష్కరించి వేడు కలను నిర్వహించా రు.ఈ కార్యక్రమంలొ యూని యన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న బాధితులకు
# ఎల్.ఓ.సీ చెక్కులు అందజేత





చౌటుప్పల్ (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి) మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం గ్రామానికి చెందిన గుండు కళావతి, ఎల్లం బావి గ్రామానికి చెందిన కనకాల అనిత లకు మంజూరైన రూ. 2.50 లక్షలు,రూ. 1.50 లక్షలు రూపాయల విలువ గల ఎల్.ఓ.సీ చెక్కులను బాధితులకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో శుక్రవారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్ చేతుల మీద బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, పెద్దగోని రమేష్ గౌడ్, బండమీది వెంకటేష్,ఎల్లం బావి, కుంట్ల గూడెం గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేసిన ముష్టిపల్లి గ్రామ సిబ్బంది



నాంపల్లి:మే 1 (తెలంగాణ వాణి ప్రతినిధి) నాంపల్లి మండలంలోని ముష్టిపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్మికులంతా ఐక్యంగా ఉండాలని, చికాగో నగరంలో కార్మికులపై జరుగుతున్న ఘర్షణలు, అధిక పని గంటల వల్ల కార్మికులంతా ఐక్యమై సమ్మె చేసి రోజుకు 8 గంటల పని ,వారానికి ఒకరోజు సెలవు ఉండాలని పోరాడి సాధించి ప్రతి సంవత్సరం మే ఒకటో తారీఖున అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మనదేశంలో మద్రాసు నగరంలో లేబర్ కిసాన్ పార్టీ ఆధ్వర్యంలో మొదటిసారి ఎర్రజెండాను ఆవిష్కరించారు.అదేవిధంగా కార్మికుల శ్రమను గౌరవించాలని, పోరాటాలను స్మరించుకుంటూ సరైన పని పరిస్థితులను డిమాండ్ చేసి ప్రతిరంగంలోని కార్మికులు పాల్గొని జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల మంజుల మల్లయ్య,ఉపసర్పంచ్ భూషిపాక ఈదయ్య,గండు నాగేంద్ర బాబు,నల్లగంటి రామస్వామి,కృష్ణయ్య,సైదమ్మ,భాగ్యమ్మ, కవిత,అరుణ,వెంకటమ్మ,సైదమ్మ,స్వప్న,ఏడుపుల కృష్ణ,యాదయ్య,ముష్టిపల్లి, రాజ్యా తండా, దేవత్పల్లి షార్బాపురం గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హేమాచల శ్రీలక్ష్మీ నృసింహుని తిరు కళ్యాణం

**-కళ్యాణానికి పోటెత్తిన భక్త జనం**



ములుగు,మే1(తెలంగాణ వాణి) : రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ది చెందిన ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో శ్రీహేమాచల క్షేత్రంలో నెలకొని ఉన్న శ్రీలక్ష్మీ నృసింహ స్వామి తిరు కళ్యాణం , అంగరంగ వైభవంగా జరిగింది.బ్రహ్మోత్సవాలలో బాగంగా నేడు ఉదయం ప్రత్యేక పూజల అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు, శ్రీ హేమాచల ( మల్లూరు ) లక్ష్మీ నృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వాహక పూజారులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు, వారి బృందంచే శ్రీ లక్ష్మీనృసింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాల నడుమ కళ్యాణ మండపంకి తీసుకువచ్చి కళ్యాణ తంతు కార్యక్రమం ప్రారంభించారు. మధ్యాహ్నం 12.02 గంటలకు అభిజిత్ లగ్నంలో ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లతో శ్రీ లక్ష్మీనృసింహస్వామికి పాణిగ్రహణం ( జీలకర్ర బెల్లం) కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాంగల్య ధారణ కార్యక్రమం, ముత్యాలతో తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను రాష్ట్ర మంత్రి సీతక్క స్వామి వారికి సమర్పించి కళ్యాణం తిలకించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏటూరునాగారం సిఐ అనులుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై టివిఆర్ సూరి పోలీసుల బృందంతో ఆలయం వద్ద భద్రతా ఏర్పాట్లు చేశారు.భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో అన్న ప్రసాద కార్యక్రమం సైతం నిర్వహించారు.

# అతివలకు రక్షణగా "షీ టీం"

**- నెలలో 5 బాల్యవివాహాల నిలిపివేత- "షీ టీం" నెలరోజుల నివేదిక విడుదల చేసిన ఎస్పీ అఖిల్ మహాజన్**




ఆదిలాబాద్, మే : 01 ( తెలంగాణ వాణి ప్రతినిధి ) ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అతివలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందం 24 గంటలు సేవలందిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆదిలాబాద్ షీ టీం బృందం చే నిర్వహించబడుతున్న నెలరోజుల నెలవారి నివేదికను విడుదల చేశారు. గత నెలలో జిల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్ షీ టీం బృందానికి 59 ఫిర్యాదులు అందడం జరిగింది, షీ టీం ద్వారా 50 సందర్భాలలో కౌన్సిలింగ్ కార్యక్రమాల ద్వారా మహిళలకు సేవలు అందించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా "పోలీసు అక్క" అనే కార్యక్రమంలో ద్వారా పాఠశాలల్లో, కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు బాల్య వివాహాలు మరియు సైబర్ క్రైమ్ ద్వారా మోసపోతున్న సంఘటనలపై వివరించారు. జిల్లా వ్యాప్తంగా 130 హాట్స్పాట్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ మహిళల వేధింపులను అరికట్టడానికి తమ వంతు పాత్ర ను ఆదిలాబాద్ షీ టీమ్ బృందం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాట్స్పాట్ లో తనిఖీ సందర్భంగా 55 రెడ్ హ్యాండెడ్ వ్యక్తులను పట్టుకొని కౌన్సెలింగ్ ద్వారా, 40 ఈ పెట్టి కేసుల ద్వారా అరికట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో షీ టీం పై నమ్మకంతో "పోలీసు అక్కా" అనే కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థినిలు, బాధితులు స్వయంగా సమాచారం అందిస్తూ ఉండడంతో 5 బాల్యవివాహాలను నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 3 ఎఫ్ఐఆర్ కేసు లను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా షీ టీం బృంద సభ్యులకు అతివలు మోసపోతున్న మరియు బాధింపబడుతున్న సందర్భాలలో ముఖ్యమైనది పెళ్లికి మునుపు ప్రేమ పేరుతో కొందరు ప్రేమికులు ఫోటోలు వీడియోలు తమ సరదా కోసం తీస్తూ తదుపరి ప్రేమ విఫలమైన కారణంగా మహిళలకు బ్లాక్మెయిలింగ్ చేస్తూ, వేధింపులు చేస్తూ ఉండడం జరుగుతుందని వాటిపట్ల మహిళలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి చెడు మార్గంలో పయనించకుండా, సక్రమంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా "షీ టీం" బృందం ఆదిలాబాద్ జిల్లా నందు 24 గంటలు సేవలందిస్తుందని దీనికి తోడు జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమైందని తెలిపారు. షీ టీం బృందాన్ని సంప్రదించాలంటే డయల్ 100 లేదా 8712659953 నంబర్కు సంప్రదించవచ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా పట్ల అవగాహనతో ఉండాలని, సోషల్ మీడియా లో ఉన్న వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు చేరకుండా నూతన పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. దాదాపు నెల రోజుల విడుదల 51 గ్రామాలను సందర్శించి మహిళను చైతన్య పరుస్తూ, సోషల్ మీడియాలో మోసపోకుండా తగు జాగ్రత్తలను చేపడుతుంది. షీ టీం బృంద సభ్యులు బి సుశీల, మహేష్,వాణిశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల భరోసాతో శారీరకవైకల్యాలను
# ముందుగానే గుర్తించండి



నిజామాబాద్ మే 01 (తెలంగాణ వాణి ప్రతినిధి) జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం విభాగశీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా లో భాగముగా బాల భరోసా కార్యక్రమాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఏడవ అంతస్తు కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య శాఖా అధికారిణి డా.రాజశ్రీ ,జిల్లా సంక్షేమాధికారిణి పద్మ ,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగ మోహన్ రావు , జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. అశోక్ ,సి డి పి వో లు,సూపర్ వైజర్ లు , మెడికల్ హెల్త్ టీం డాక్టర్ లు, ఆర్ బి ఎస్ కె సిబ్బంధి , లబ్ధిదారులు పాల్గొన్నా రు. పిల్లలలో (0-5 సంవత్సరాలు) అభివృద్ధిలో జాప్యాలు, నాడీ సంబంధిత అభివృద్ధి సమస్యలు మరియు శారీరక వైకల్యాలను ముందుగానే గుర్తించడానికి ఉద్దేశించిన బాల భరోసా పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ,ఈ కార్యక్రమశీ విజయవంతం కావడానికి మహిళా శిశు సంక్షేమ శాఖా ,ఆరోగ్య శాఖా సమన్వయము తో పనిచేయాలని జిల్లా వైద్య శాఖా అధికారిణి రాజశ్రీ ,జిలా సంక్షేమాధికారిణి పద్మ కోరారు. అభివృద్ధిలో జాప్యాలు, నాడీ సంబంధిత అభివృద్ధి సమస్యలు మరియు శారీరక వైకల్యాలను ఉన్న పిల్లలకు చికిత్స అందించడానికి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి పూర్తి సహాకారం ఉంటుందని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగ మోహన్ రావు తెలిపారు .డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డా అశోక్ మాట్లాడుతూ మే నెలలో సెలవులు ఉన్నాయి కావున ఆర్ బి ఎస్ కె టీం లు స్క్రీనింగ్ చేయడానికి అంగన్వాడీ టీచర్ లు అందరూ సహకరించాలని కోరారు.ఈ స్క్రీనింగ్ లో భాగంగా ఏదైనా సమస్య తో గుర్తించబడిన పిల్లలకు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని 4వ అంతస్తు లో ఉన్నటువంటి జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ కేంద్రం లో స్పీచ్ మరియు ఫిజియో థెరపీలు మరియు చికిత్సలు ఉచితంగా అందించబడును.

అలాగే నవజాత శిశువు నుండి 18 సంవత్సరాల వయస్సుగల పిల్లలందరికీ రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం లో భాగంగా మొబైల్ హెల్త్ టీమ్స్ ద్వారా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాటశాలలో ఉచితంగా హెల్త్ స్క్రీనింగ్ చేయించి ఏవైనా సమస్యలు ఉన్న విద్యార్థులకు ఎర్లీ ఇంటర్వెన్షన్ కేంద్రం లో పుట్టుకతో వచ్చే లోపలకు, దంత సమస్యలకు, అనీమియా, మరియు పోషకాహార లోపలకు, గుండె సంబంధిత వ్యాధులు, చిన్నారుల్లో అన్ని రకాల శస్త్ర చికిత్సలకు, దంత సమస్యలకు, కంటి సమస్యలకు, చర్మ వ్యాధులకు, తదితర వ్యాధులకు చికిత్సలు చేయించబడును అని జిల్లా వైద్య శాఖ అధికారిని డా. రాజశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో

## స్వర్గీయ నాదెండ్ల కుటుంబ సభ్యులను పరామర్శించిన
# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



నాంపల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి) ఇటీవల పరమపదించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయవేత్త నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్ లోని వారి నివాసానికి వెళ్లి కుమారుడు సీనియర్ రాజకీయ వేత్త నాదేండ్ల మనోహర్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాదెండ్ల భాస్కరరావు 1984లో కొద్ది కాలం పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారని,. సుదీర్ఘ కాలం పాటు శాసనసభ్యుడిగా, మంత్రిగా ప్రజాసేవలో ఉన్న ఆయన రాజకీయాల్లో తనదైన ముద్ర వేసారని. వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతు సంక్షేమానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు భాస్కరరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని. ప్రార్ధించారు

## కష్టానికి కిరీటం శ్రమకు శిరసు వంచిన మే డే






తుంగతుర్తి : మే 01 (తెలంగాణ వాణి ప్రతినిధి) ప్రపంచ కార్మికుల దినోత్సవం (మేడే) సందర్భంగా వెలుగుపల్లి గ్రామంలో మహాలక్ష్మి తాపీ యూనియన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం లక్ష్యంగా ఈ సమావేశం ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా గడ్డం సోమేష్ ని అధ్యక్షుడిగా, బయ్యా కనకయ్యని ఉపాధ్యక్షుడిగా, గడ్డం ప్రవీణ్ని ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు కార్మికులు మాట్లాడుతూ మేడే ప్రాముఖ్యతను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటాల ఫలితంగా మేడే ఆవిర్భవించిందని, ఎనిమిది గంటల పనిదినం, సరైన వేతనాలు, భద్రత వంటి హక్కులు కార్మికుల త్యాగాల ఫలితమని గుర్తుచేశారు. కార్మికులు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించగలరని, సమాజ అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కొత్తగా ఎన్నుకోబడిన కమిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడంతో పాటు, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.మహాలక్ష్మి తాపీ యూనియన్ సభ్యుల అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటారు

# కాంగ్రెస్ సేవాదళ్ సమర్ధ శిక్షణ శిబిరంలో ధర్మారం నేతలు



ధర్మారం (తెలంగాణ వాణి) గత నెల 27 నుండి ఈ నెల 2 వరకు హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో జరిగే సమర్థ శిక్షణ శిబిరానికి ధర్మారం మండలం నుండి కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో నాయకులు పాల్గొన్నారు.

ఈ శిక్షణ శిబిరంలో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, నియోజకవర్గ అధ్యక్షులు, మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని నైపుణ్యత పార్టీ అభివృద్ధి సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రజల ఇబ్బందులు ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు సేవా సహకారం అందించేందుకు సేవ అందించడంలో ముందుండాలని రాష్ట్ర అధ్యక్షుడు సూచించినట్లు బొల్లి స్వామి తెలిపారు. సేవాదళ్ 1923లో ప్రారంభమై దేశానికి స్వతంత్ర పోరాట సమయంలో బ్రిటిష్ వారితో కొట్లాడి జైలుకు పోవడం జరిగిందని దీనికి మొదటి అధ్యక్షులుగా పండిట్ నెహ్రూ ఈ దేశ మొదటి ప్రధాని అని తెలిపారు. ఈ దేశ అభివృద్ధికి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని విద్య ఉద్యోగ వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధికి సేవాదళ్ ఎంతో కృషి చేసిందని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో సేవాదళ్ నాయకులు చెప్పండి మల్లేశం, సంగేమ్ రాజ్ కుమార్, చొప్పదండి సతీష్, ఇంజపూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వాణి



## తాపి మేస్త్రి సంఘం అధ్యక్షుడు కిషన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు



నాగిరెడ్డిపేట (తెలంగాణ వాణి ప్రతినిధి) మండల కేంద్రంలో కార్మిక దినోత్సవం పురస్కరించుకుని శ్రీమన్నారాయణ తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షులు కిషన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు స్థానికులు అందరూ ఐక్యతగా ఉండాలని, శ్రమకు తగిన పారితోషం అందజేయడంలో కరిగేటటువంటి ఇబ్బందులకు శ్రీమన్నారాయణ తాపీ మేస్త్రి సంఘం ఎప్పుడు ముందుంటుందని అన్నారు . శ్రామికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు జండా ఎగరవేశారు . కార్యక్రమంలో భాగంగా తాపీ సంఘం జనరల్ సెక్రెటరీ కె యాదగిరి , బిజెపి నాయకులు కొండ మీరాతాయి , తాపీ మేస్త్రీలు , లేబర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## ఉపాధి హామీలకు మజ్జిగ పంపిణీ చేసిన కొండ మీరతాయి



నాగిరెడ్డిపేట మండలం మే 1:( తెలంగాణ వాణి ప్రతినిధి) నాగిరెడ్డిపేట మండలంలోని మెల్లకుంట తాండ శివారులో శుక్రవారం రోజున ఉపాధి హామీ పనిలో పాల్గొన్న కూలీలకు కలిసి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు కొండ మీరా తాయి తెలిపారు . అనంతరం వేసవికాలం కావున ఎండకు తగిన జాగ్రత్తలు తీసుకుని పని కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు . కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు . ఇట్టి కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దేవ్ సింగ్ , ఫీల్డ్ అసిస్టెంట్ , బిజెపి నాయకులు , తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా మేడే కార్మిక దినోత్సవం



ఎల్లారెడ్డి (తెలంగాణ వాణి) ఎల్లారెడ్డి సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణం కార్మిక జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు వ్యవస్థాపక అధ్యక్షులు మహామేస్త్రి మార్లు సాయిబాబు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మర్లు సాయిబాబు మండల కోశాధికారి. దుర్గా సింగ్.లక్ష్మణ్ శివాజీ.సంజీవులు వెంకటపురం భాను. మహేష్ రుద్రారం రవి. సాయిలు. నిజమైన. పనిచేసే.కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మండల కాంగ్రెస్ వేముల సుభాష్



జగిత్యాల/ బుగ్గారం 1 మే (తెలంగాణ వాణి విలేఖరి) జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శెఖల్ల గ్రామంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వెలువడించినటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా శెకల్ల గ్రామంలో సంగనవేణి అజయ్ కుమార్ పుష్పలత వారి ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇంటిని పూర్తి చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్ వారికి తెలియజేయడంతో, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు అజయ్ కుమార్ పుష్పలత వారి ఇంటికి వచ్చి నూతన గృహాన్ని ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇంటి యజమాని కుటుంబీకులు గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఎలక్షన్ రాగానే పేద ప్రజలకు ఇస్తానని నమ్మించుకుంటూ ఓట్లు కాజేసింది కానీ, స్థానిక ప్రభుత్వం మాత్రం పేద ప్రజల ఆర్థిక స్థితిగతుల గురించి ఆలోచించి త్వరితగతన ఇందిరమ్మ ఇండ్ల పేరిట త్వర త్వరగా మాకు బిల్లులు ఐదు లక్షలు రూపాయలు ఇంటికిఒక్కంటికి అందించి మా పేద ప్రజలను ఆదుకొని సంతోష పరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నటికైనా మా పేద ప్రజలు రుణపడి ఉంటాం అంటూ రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సుభాష్ కు మా మనసారా కృతజ్ఞతలు అంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్స రమేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# శ్రామిక జన గుండె చప్పుడు మేడే

## సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్

జూలూరుపాడు ( తెలంగాణ వాణి ప్రతినిధి) అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా దేశంలోని సమస్త కార్మికులు, కూలీలు, ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు మరియు నిరుద్యోగ యువత కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ పిలుపునిచ్చారు. జూలూరుపాడు మండల వ్యాప్తంగా సీపీఐ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా 140వ మేడేను ఘనంగా నిర్వహించారు భగత్ సింగ్ కాలనీ, పపకొల్లు ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్మిక జెండాను సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ ఎగురవేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మే డే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) ఆవిర్భావం కార్మికుల హక్కుల కోసం జరిగిన గొప్ప పోరాటాల ఫలితమన్నారు . 19వ శతాబ్దంలో అమెరికాలో కార్మికులు రోజుకు 12--16 గంటలు పని చేయాల్సి వచ్చేదని . దీనికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కోసం భారీ ఉద్యమాలు ప్రారంభమయ్యాయని, 1886 మే 1న, అమెరికాలోని చికాగో నగరంలో వేలాది కార్మికులు సమ్మెకు దిగారు. ఈ ఉద్యమం సమయంలో జరిగిన హేమార్కెట్ ఘటన లో పోలీసులు కాల్పులు జరపడంతో పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ కార్మిక ఉద్యమానికి చారిత్రక మలుపు ఇచ్చిందన్నారు . ఆ తర్వాత 1889లో అంతర్జాతీయ కార్మిక సంఘాల సమావేశంలో, మే 1ను ప్రతి సంవత్సరం అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా పాటించాలని నిర్ణయించారన్నారు. మే డే అనేది కార్మిక వర్గం సాధించిన హక్కుల, త్యాగాల, పోరాటాల చరిత్రను గుర్తుచేసే రోజు అని అన్నారు . 8 గంటల పని విధానం, కనీస వేతనం, కార్మిక హక్కులు ఇవన్నీ కార్మికుల దీర్ఘకాల పోరాటాల ఫలితాలన్నారు .కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు ఈ హక్కులన్నింటినీ బలహీనపరిచే విధంగా ఉన్నాయని విమర్శించారు . లేబర్ కోడ్ల ప్రభావం కార్మికులకు తీవ్రమైన ముప్పు అని, ఈ కోడ్లు అమలులోకి వస్తే కార్మికుల ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానాలు విస్తరిస్తాయన్నారు.

కార్మిక సంఘాల హక్కులు, సమ్మె హక్కులు పరిమితం అవుతాయని, పని గంటలు పెరిగే అవకాశం ఉందని , 8 గంటల పని విధానం బలహీనమవుతుందని, కనీస వేతనాల అమలు సరైన విధంగా జరగదని, అసంఘటిత రంగ కార్మికులకు రక్షణ తగ్గుతుందని, ఇవి అన్నీ కలిసి కార్మికులను మళ్లీ అసురక్షిత పరిస్థితుల్లోకి నెట్టే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

అందుకే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, 8 గంటల పని విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, కనీస వేతనం –జీవన వేతనం హామీ ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానాలను నియంత్రించాలని, కార్మిక సంఘాల హక్కులను పరిరక్షించాలని, అసంఘటిత రంగ కార్మికులకు పూర్తి రక్షణ కల్పించాలని పోరాటమే మార్గంగా ఈ మే డే సందర్భంగా ఏఐటీయూసీ దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేయాలని పిలుపునిస్తోందన్నారు . పోరాడితే పోయేది



ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో ముందుకు సాగాలని, ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడండి, హక్కులను సాధించండి అని పిలుపునిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు ఎస్ కే నాగుల్ మీరా యాలంకి మధు గుండె పిన్ని మధు సిరిపురపు వెంకటేశ్వర్లు గార్లపాటి వీరభద్రం చెరుకుమల్ల రాజేశ్వరరావు యాస రోశయ్య అనుమల అశోక్ గుడిమెట్ల సీతయ్య కంచర్ల రాఘవేంద్రరావు ఎస్కే కరిముల్లా సిలివేరి నరసింహారావు, నిమ్మటూరి లచ్చయ్య పత్తిపాటి మహేష్ కొండా వీరయ్య తాత నరసింహారావు పొన్నెకంటి వెంకటేశ్వరరావు పాలెపు ప్రభాకర్ చాట్ల రామనాథం హలావత్ భద్రూ వల్ల మల సామేలు చీమకుర్తి సంతోష్ ఊడల శ్రీనివాస్ కొట్టి శ్రీనివాసరావు , సట్టు రామారావు గుగులోతూ కీర్య శ్రీనివాస్ గౌడ్ బడుగు వీరస్వామి బరగడ రమేష్ పసుపులేటి పవన్ కల్లోజి నరసింహారావు , ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### హుస్నాబాద్ డిపోలో ఘనంగా మే డే వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

### త్వరలోనే కార్మిక సంఘాల ఎన్నికలు మంత్రి వెల్లడి



హుస్నాబాద్ (తెలంగాణ వాణి ప్రతినిది ) ఆర్టీసీ బస్సు డిపోలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు(మేడే) బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై కార్మికులతో కలిసి మే డే సంబరాల్లో పాల్గొన్నారు. తొలుత ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటానికి మంత్రి నివాళులర్పించారు. సభలో అందరూ కలిసి శంకర్ గౌడ్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ...

ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రమజీవులకు, ముఖ్యంగా ఆర్టీసీ కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని మంత్రి గుర్తుచేశారు. ఒకప్పుడు నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకువచ్చింది ఈ పథకమేనని ఆయన స్పష్టం చేశారు. కార్మికుల చిరకాల డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు 11 శాతం పీఆర్సీని ప్రకటించామని తెలిపారు.ఆర్టీసీకి సంబంధించిన 32 ప్రధాన అంశాల్లో ఇప్పటికే 29 అంశాలకు సానుకూల నిర్ణయం తీసుకున్నామని, మిగిలినవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని వివరించారు.

త్వరలోనే కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహిస్తామని, ఎన్నికైన గుర్తింపు పొందిన సంఘం అధికారుల కమిటీతో కలిసి విలీన ప్రక్రియను పూర్తి చేస్తుందని మంత్రి వెల్లడించారు. 2013 బాండ్ల చెల్లింపుతో పాటు 2017, 2021 పీఆర్సీ బకాయిలు, సీసీఎస్, పీఎఫ్ పెండింగ్ నిధులను కూడా చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. కొత్త బస్సుల కొనుగోలు, నియామకాలతో పాటు గతంలో విధుల్లోంచి తొలగించిన వారిని తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకున్నామని చెప్పారు.కార్మికులు ఎవరూ అధైర్యపడొద్దని, వ్యక్తిగత ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రవాణా శాఖ మంత్రిగా కార్మికుల సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం వారధిలా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, ఆర్టీసీ ఈడీ సోలమన్, ఏసీపీ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రి నుంచి రోగి పరార్

### ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని వినతి

ఎల్లారెడ్డి (తెలంగాణ వాణీ ప్రతినిధి) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన షేక్ మసూద్ (తండ్రి: లేట్ షౌకత్ అలీ, పండ్ల వ్యాపారి) మతిస్థిమితం కోల్పోయి ఉండడంతో తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కోర్టు ఆదేశాలపై హైదరాబాద్ ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్‌లో చేర్పించారు. అనంతరం ఆరోగ్యం క్షీణించడంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అర్ధరాత్రి తల్లి నిద్రలో ఉన్న సమయంలో ఆసుపత్రి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై తల్లి సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మతిస్థిమితం కోల్పోయి కనిపించకుండా పోయిన షేక్ మసూద్‌ను ఎవరైనా గమనించినట్లయితే దయచేసి ఈ నెంబర్లకు సమాచారం ఇవ్వలని కోరారు. 9347762113, 9963736055 ఫోన్ నెంబర్ లకు లేదా ఈ క్రింది చిరునామా కు తెలపాలన్నారు. చోటు మియా, పండ్ల వ్యాపారి, బీసీ కాలనీ, వార్డు నెంబర్ 2, ఎల్లారెడ్డి జిల్లా కామారెడ్డి కి తెలుపాలని అన్నారు.




## ఆలయ నిర్మాణ ప్రతిష్టపానకు మాజీ ఎస్పీ రతన్ రంజన్ ను ఆహ్వానించిన కమిటీ



ఎల్లారెడ్డి (తెలంగాణ వాణి ప్రతినిధి) ఉద్యోగ విరమణ పొందిన ఎస్పీ రతన్ రంజన్ కుమార్ ను మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, రిటైర్డ్ పిఈటి జె. నారాయణ రెడ్డి, డి. నరేందర్ రెడ్డి వారి నివాసం హైద్రాబాద్ లో ఘనంగా సన్మానంనించారు. ఈ నెల 13, 14, 15 తేదీల్లో జరిగే శ్రీ శ్రీ శ్రీ ఆత్మలింగేశ్వర ఆలయ నిర్మాణ ప్రతిస్థాపన కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు.

## అడవి లింగాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల ప్రవేశ వేడుకలు



ఎల్లారెడ్డి (తెలంగాణ వాణి) ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల గ్రామంలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశ వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎల్లారెడ్డి శాసనసభ్యులు శ్రీ మదన్ మోహన్ దూరదృష్టి మరియు అభివృద్ధి ఆశయాల ఫలితంగా, ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ఇందిరమ్మ ఇళ్ల ద్వారానే సాధ్యమని భావించి సుమారు 3500 ఇళ్లను మంజూరు చేయడం జరిగింది.ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించి, వారి జీవన ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పేదలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయాలనే గౌరవ శాసనసభ్యులు మదన్ మోహన్ అన్న గారి సంకల్పమే ఈ కార్యక్రమానికి ప్రేరణ. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోష్ గారు, ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, సెక్రటరీ, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు కేవలం గృహాలు కాదు – పేదల జీవితాల్లో వెలుగు నింపే ఆశలు. ఎల్లారెడ్డి అభివృద్ధి మార్గంలో ముందుకు దూసుకెళ్తోంది.

## ఘనంగా మేడే ఉత్సవాలు రెపరెపలాడిన కార్మిక జెండాలు

### వేడుకల్లో పాల్గొన్న కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు




కోరుట్ల (తెలంగాణ వాణి) ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక జెండాలు రెపరెపలాడాయి.నియోజక వర్గ కేంద్ర మైన కోరుట్ల పట్టణంలో శుక్రవారం మేడే సందర్భంగా మున్సిపల్ కార్యాలయ సమీపంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,నాయ కులు సుతారి రాములు, రాంబాబు మున్సిపల్ కార్మికులు,పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana



## మేడే స్ఫూర్తితో పోరాడుదాం, కొండు బానేష్, సిపిఐ తాండూర్, మండల కార్యదర్శి




**మంచిర్యాల** తాండూర్ మండలంలోని భగత్ సింగ్ భవన్ ముందు 141 వ మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన సిపిఐ సీనియర్ నాయకురాలు దాసరి లక్ష్మి, అనంతరం ప్రజానాట్యమండలి కళాకారులతో ర్యాలీగా బయలుదేరి ఐబి చౌరస్తా వరకు నిర్వహించారు, నాడు చికాగో ఎగిరిన పోరు జెండా ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కార్ల్ మార్క్స్ ఇచ్చిన నినాదం ప్రపంచ కార్మికులను ఉత్తేజ పరిచే పోరాటంలోకి మరింత ముందుకు నడిపించింది 1886 కు ముందు ప్రపంచవ్యాప్తంగా 18 , గంటలు, 16 గంటల పని విధానాలు అమలులో ఉండేది యజమానులు కార్మికులు శ్రమను దోచుకునేవారు, ఈ దోపిడీ విధానం పోవాలంటే ప్రపంచ కార్మికులు అన్ని దేశాల్లో పోరాటాలు మొదలుపెట్టారు, అమెరికా దేశంలో చికాగో నగరంలోని గడీలలో కార్ఖానాల్లో పనిచేసే కార్మికులు తమకు పనికి తగ్గ వేతనం కావాలంటూ ధర్నా మొదలుపెట్టారు, ఈ నేపథ్యంలో అక్కడ యజమానులు భూస్వాములు కలసి కార్మికులకు పనికి తగిన వేతనం ఇవ్వకుండా వారిని పొట్టన పెట్టుకున్నారు, వందలాది మంది కార్మికులను అక్కడే భూస్వాములు చంపివేశారు, ఆ రక్తపు మడుగులోంచి కార్మికుల్లో ఒకరు రక్తంతో తడిసిన తన చేతి రుమాలును తీసి కార్మిక జెండాగా పైకి ఎగురవేశారు, ఆనాటి నుంచి మే 1, నుంచి 8 గంటల పని విధానం అమల్లోకి వచ్చింది, మే డే రోజంటేనే కార్మికుల పండుగ అన్ని వర్గాల కార్మికులు ఎంతోఉత్స వాళ్లను జరుపుకుంటారు, కార్మిక ఉద్యమంలో కార్మికుల హక్కులను నెరవేర్చే క్రమంలో ప్రాణాలను కోల్పోయిన అమరులను తలుచుకొని వారి జ్ఞాపకాలను పంచుకుంటారనీ మే డే విశిష్టతను కొనియాడారు,దేశంలో ఇటీవల కాలంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పది గంటల పని దినాన్ని అమలు చేస్తామన్నదని నిన్ను పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా కుదించి కార్మిక హక్కులను హరించి వేశారని, దేశవ్యాప్తంగా ఉన్న సంఘటిత, అసంఘటిత రంగాల్లోని కార్మికులు ఐక్యమై కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దించిన రోజునే కార్మికుల నిజమైన మేడే అని ఆయన అన్నారు,

## ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు..



**ఆళ్లగడ్డ** ప్రజా రవాణా శాఖ అధికారి రజియా సుల్తానాఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు నంద్యాల జిల్లా ప్రజా రవాణా అధికారి రజియా సుల్తానా పేర్కొన్నారు. ఆళ్లగడ్డ ఆర్టిసి డిపోలో శుక్రవారం ఆర్టీసీ కార్మికులకు ఆరోగ్యం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 45 ఏళ్లు పైబడిన ఉద్యోగులందరికీ పిరియాడికల్ హెల్త్ చెకప్ అమలును తప్పనిసరి చేస్తున్నట్టు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బాలసుబ్రహ్మణ్యం ఇటీవల ప్రకటించారని ఆమె తెలిపారు. ఇటీవల ఉద్యోగుల్లో.. ముఖ్యంగా డ్రైవర్లలో గుండె సంబంధిత సమస్యలు, ఇతర వ్యాధుల కారణంగా మరణాలు పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో వారికి ఆరోగ్య భద్రత కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం డ్రైవర్లకే పిరియాడికల్ హెల్త్ చెక్పలు నిర్వహిస్తున్నారు. ఇకపై 45 ఏళ్లు పైబడిన ఉద్యోగులందరికీ ప్రతి ఆరు నెలలకొకసారి హెల్త్ చెకప్ తప్పనిసరి చేసినట్టు ఆమె తెలిపారు. ఆర్టీసీ నంద్యాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆరోగ్య జీవన విధానంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ లైఫ్ స్టైల్ ను మార్చుకోవాలని సూచించారు. లైఫ్ స్టైల్ డిసీజెస్ గురించి ఆయన వివరించారు. ూఃఎ జనరల్ హెల్త్ స్కీమ్ గురించి కూడా వివరించారు. నేటి నుండి అన్ని డిపోలలో ఈ స్కీమ్ అమలు అవుతుందని అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## బురుజుల గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించండి

**- బిజెపి మండల అధ్యక్షులు శంకర్ బాబు.**



**మద్దికేర:** మద్దికేర మండల పరిధిలోని గల బురుజుల గ్రామంలో రోజురోజుకు త్రాగునీటి సమస్య జటిలమైందని బిజెపి మండల అధ్యక్షులు కుల్లూరు శంకర్ బాబు తెలియజేశారు. శుక్రవారం రోజున గ్రామ ప్రజల సమక్షంలో ఆయన మాట్లాడుతూ బురుజుల గ్రామంలో త్రాగునీటి వసతి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలియజేశారు. హంద్రీనీవా కాలువ నీరు నిలిచిపోయినప్పటినుండి నీటి సమస్య అధికమైందని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు.

త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నీటి సమస్య ఇంత అధికమైన కూడా పంచాయతీ అధికారులు ఎవరు నీటి సమస్య పరిష్కారం కొరకు ప్రత్యమ్నాయ చర్యలు కూడా ఎవరు చేపట్టలేదని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బురుజుల గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో పాటిల్ అనిమిరెడ్డి,నగరి నాగేంద్ర, గోవర్ధన్ రెడ్డి,అనిల్ కుమార్, యువరాజు,బిజెపి మండల కార్యదర్శి తిరుపాల్,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సోమశేఖర్ రెడ్డి,డాక్టర్ రామ్మోహన్,ప్రకాష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విఫలం అనేది విజయానికి తొలిమెట్టు

**- మొదట విఫలమైన వారు నేడు దేశం గర్వించదగ్గ స్థాయిలో ఉన్నారు.**

**- విద్యార్థులు పట్టుదలతో ముందుకు వెళ్లాలి.**

**- పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్.**

**పత్తికొండ/తుగ్గలి:** విఫలమనేది విజయానికి తొలిమెట్టు అని,దృఢ సంకల్పంతో విద్యార్థులు ముందుకు వెళితే అది ఎప్పటికీ దరిచేరదని పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ తెలియజేశారు.పరీక్షలలో ఫెయిల్ అయినంత మాత్రాన విద్యార్థి జీవితం అంతమయ్యిందని భావించవద్దని,మొదట విఫలమైన వారు నేడు దేశం గర్వించదగ్గ స్థాయిలో ఉన్నారని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు క్షణికావేశంలో ఎటువంటి తొందరపాటు చర్యలను చేపట్టకూడదని ఆయన తెలియజేశారు.విద్యార్థులు గొప్ప గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకొని పట్టుదలతో ముందుకు వెళ్లి మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఆయన తెలియజేశారు.పట్టుదల,కృషి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే తప్పకుండా విజయం సాధించి ఉన్నత స్థాయిలలో నిలుస్తారని ఆయన తెలియజేశారు.తల్లిదండ్రులు పిల్లలను ఒత్తిడికి గురి చేయకుండా వారికి మానసిక బలాన్ని అందించాలని తల్లిదండ్రులకు సీఐ తెలియజేశారు. విద్యార్థులందరూ సమయస్ఫూర్తిని పాటించడం ద్వారా మంచి భవిష్యత్తును పొందుతారని ఆయన తెలియజేశారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులలో మానసిక ప్రశాంతత నెలకొని పట్టుదలతో అనుకున్నది సాధిస్తారని పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ తెలియజేశారు.

## నాలుగు లేబర్ కోట్లను తక్షణమే రద్దు చేయాలి

**- ఏఐటీయూసీ**



**బేతంచర్ల,** బేతంచర్ల మండలంలోని సిమెంట్ నగర్ గ్రామంలో ఏఐటీయూసీ నాయకులు లక్ష్మన్న అధ్యక్షతన మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి మండల కార్యదర్శి తాలూకా తిరుమలేష్, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సభ్యురాలు కోట్ల మహాలక్ష్మి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సూర్య చంద్రుడు, సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఆశా మండల నాయకురాలు పుష్పావతి లు హాజరై అనంతరం ఏఐటియుసి అరుణ పతకాన్ని రాష్ట్ర సమితి సభ్యులు కోట్ల మహాలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో లక్షలాది మంది కార్మికులు రోజుకు 18 గంటలు పని చేపిస్తున్న విధానానికి వ్యతిరేకంగా 8 గంటలకు మార్చాలని చేసిన ఉద్యమంలో రక్త మోడిన గుడ్డను ఎర్రజెండా మార్చిన సందర్భంగా మేడే జరుపుకుంటున్నారని తెలిపారు భారతదేశంలో 1920 లో అక్టోబర్ 31న జవహర్ లాల్ నెహ్రూ గోపాలకృష్ణ గోకులే వంటి స్వాతంత్ర్య సమరయోధులు ఆధ్వర్యంలో ఏర్పడిన ఏఐటీయూసీ అసంఘటిత కార్మికులకు కార్మిక సంఘాలను ఏర్పాటు చేసే విధానాన్ని తీసుకురావడం జరిగిందని వారాంతపు సెలవులు, పనికి తగ్గ వేతనం ఇవ్వాలని పోరాటాలు సమ్మెలు చేసిన చరిత్ర ఏఐటీయూసీ కి ఉందని తెలిపారు 4 లేబర్ కోడ్ల ను రద్దుచేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు 8 గంటల పని విధానం అమలు చేయాలని కోరారు లేకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మారుతి, ధనుంజయ, ఇమ్మానియేల్, సామేలు, ఖాశిం, సెంట్రింగ్ రాజు, హుస్సేన్, యునాథన్, మధు, ప్రదీప్, రాముడు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు

## సమాజ సేవలో సచివాలయ ఉద్యోగులు

**- కర్నూలుకు వెళ్లి పెన్షన్ను పంపిణీ చేసిన అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ షాహిన.**




**తుగ్గలి:** సమాజ సేవలో సచివాలయ ఉద్యోగులు ఎల్లప్పుడూ ముందుంటారని మరోసారి నిరూపితమైనది. తుగ్గలి మండల పరిధిలోని గల ఎద్దులదొడ్డి గ్రామానికి చెందిన అట్టేకంటి తిప్పన్న అనారోగ్య సమస్యలతో బాధపడుతూ కర్నూల్ లోని సహస్ర హాస్పిటల్ నందు వైద్యం చేయించుకుంటున్నారు. ఎద్దులదొడ్డి గ్రామానికి వచ్చి పెన్షన్ తీసుకోలేని పరిస్థితుల్లో ఉన్న తిప్పన్నకు ఎద్దులదొడ్డి గ్రామ సచివాలయానికి సంబంధించిన అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ షాహిన మానవత్వంతో స్పందించి విషయం తెలుసుకున్న వెంటనే కర్నూల్ కి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసి మంచి మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎద్దులదొడ్డి గ్రామస్తులకు ఎప్పుడూ ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందించే సిబ్బంది దొరకడం మా అదృష్టం అని గ్రామప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. గతంలో కూడా చాలాసార్లు కర్నూల్ తాడిపత్రి తదితర ప్రాంతాలకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన ఎద్దులదొడ్డి సచివాలయ సిబ్బందిని గ్రామప్రజలు మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది మాట్లాడుతూ ప్రజలకు సేవా చేయడం మా అదృష్టమని అది ఎంతో ఆత్మ సంతృప్తి ఇస్తుందని సచివాలయం సిబ్బంది తెలియజేశారు.

## జనగణన-2027 ను వై ఎస్ ఆర్ కడప జిల్లా లో విజయవంతం చేద్దాం

- ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలి....
- వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచబడతాయి
- మే 1వతేదీ నుంచి 30వతేదీ వరకు ఇళ్ల గణన.
- .వై ఎస్ ఆర్ కడప జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 08562-246344 టోల్ ఫ్రీ నెంబరు 1855
- కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**బద్వేలు** జనగణన-2027 ను వై ఎస్ ఆర్ కడప జిల్లాలో విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఒక ప్రకటన లో తెలిపారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ..... భారతదేశం లో నిర్వహించ నున్న 2027 జనాభా గణన (సెన్సస్)కు సంబంధించి వై ఎస్ ఆర్ కడప జిల్లాలో మే 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు గణన అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఇళ్ల నంబర్లు, భవన నిర్మాణ సమాచారం వంటివి సేకరిస్తారని, ఆన్‌లైన్ లో ముందుగా నమోదు చేసుకున్న వారికి వెరిఫికేషన్ ప్రక్రియ కేవలం 5 నుండి 10 నిమిషాల్లోనే పూర్తవుతుందని వివరించారు. సేకరించిన సమాచారం అత్యంత గోప్యంగా కేవలం భారత ప్రభుత్వ సర్వర్ లోనే భద్రపరచబడుతుందని,ఏ ఇతర వ్యక్తిగత పథకాలకు దీనిని వాడబోరని స్పష్టం చేస్తూ,సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించ వచ్చని తెలిపారు. దేశాభివృద్ధి కి మరియు భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు అత్యంత కీలకమైన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరూ భాగస్వాములై కచ్చితమైన వివరాలను అందించి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కెఎన్ఆర్ విద్యాసంస్థలలో బుద్ధ పౌర్ణమి వేడుకలు




**పిడుగురాళ్ల,** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల –రాజుపాలెం కొండమోడు లోని కెఎన్ఆర్ విద్యాసంస్థల నందు బుద్ధ జయంతి సందర్భంగా బుద్ధ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్ రావు విద్యార్థులును ఉద్దేశించి మాట్లాడుతూ, బుద్ధుడు అహింస, సత్యం, సహనాన్ని, ప్రేమ తత్వాన్ని, మధ్యమ మార్గం మరియు అష్టాంగ మార్గం వంటి గొప్ప బోధనలు అందించారని అన్నారు. ఆయన జీవితం మనకు శాంతి, దయ, మరియు సత్యం మార్గంలో నడవాలని నేర్పుతుంది అని అన్నారు. మనమంతా బుద్ధుడి బోధనలు పాటిస్తూ మంచి మనుషులుగా మారాలని కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సాధినేని నరసింహారావు, ఆలూరు ప్రసన్నకుమార్, తెలకపల్లి గోపికృష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఘనంగా బుద్ధ జయంతి నిర్వహించినారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ఫలితాలు

**బేతంచర్ల,** వేలకు వేలు ఫీజులు కడుతున్న ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం ఉచితంగా పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందించడంతో వారు తమ ప్రతిభను చాటుతున్నారు. నేడు వెలువడిగిన పదవ తరగతి ఫలితాలలో ప్రైవేటు పాఠశాలలకు దూటుగా బేతంచర్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 580 మార్కులు సాధించి హౌరా అనిపిస్తున్నారు. వేలకు వేలు ఫీజులు తీసుకుంటూ బట్టి విధానాన్ని విద్యార్థులకు అలవరాస్తూ వారిని సోమరులుగా తయారు తయారు చేస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలపై తల్లిదండ్రులు మండిపడుతున్నారు. మార్కుల కోసం తప్ప ఎటువంటి పరిజ్ఞానం విద్యార్థుల్లో కనిపించడం లేదంటూ తల్లిదండ్రుల విద్యార్థులు మండిపడుతున్నారు. ఒక్కరోజు ఫీజు కట్టడం ఆలస్యం అయితే విద్యార్థులను ఇళ్లకు పంపి ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నారే తప్ప మరి మీ పాఠశాలలో విద్య ఎక్కడ? అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం బడులలో ఎటువంటి ఫీజు లేకుండా బుక్స్, యూనిఫామ్ తో పాటు మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా చక్కగా అందిస్తుంది. విద్యార్థులు తమ ప్రతిభను చూపిస్తూ పదవ తరగతి ఫలితాలలో ప్రైవేటు బడలకు మేము ఏమి తీసిపోమా అంటూ మార్పులు సాధించిన ఘటన నేడు మార్కుల రూపంలో తెలిసింది ఇప్పటికైనా ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలపై దృష్టిఉంచి విద్యార్థుల నైపుణ్యాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## పది ఫలితాల్లో జర్నలిస్ట్ కుమార్తె టాపర్.....



**పోరుమామిళ్ల** పదవ తరగతి ఫలితాలలో కలసపాడు ఆంధ్రజ్యోతి విలేకరిగా పనిచేస్తున్న పంగా ప్రసాద్ రెడ్డి కుమార్తె భవ్యశ్రీ 590 మార్కులు సాధించి పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో టాపర్ గా నిలిచింది. కాశినాయన మండలం బాలరాజు పల్లె గ్రామానికి చెందిన పంగా భవ్యశ్రీ పోరుమామిళ్లలోని ఓ ప్రైవేటు విద్యా సంస్థలో పదో తరగతి అభ్యసించారు. ఫలితాలలో పాఠశాల టాపర్ గా నిలవడమే కాకుండా పోరుమామిళ్ల టౌన్ పరిధిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. తెలుగు, లెక్కలు, సోషల్ పరీక్షలలో 100/100 మార్కులు సాధించారు. జర్నలిస్టు కుమార్తె అత్యధిక మార్కులు సాధించడం పట్ల మీడియా మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## పల్నాడు గడ్డపై అభివృద్ధి నినాదం

**- ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే మన లక్ష్యం**



**గుంటూరు** గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తన నివాసంలో పల్నాడు జిల్లా ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సమావేశం, విందు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, పల్నాడు జిల్లాలోని పలువురు శాసన సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ జాని సైదా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లాలోని రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, జిల్లా అభివృద్ధిపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సమష్టిగా పోరాడి వంద శాతం స్థానాలను గెలుచుకోవడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. రైతుల సమస్యలు, సాగునీటి సరఫరా, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రాజధాని అమరావతిపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎప్పటికప్పుడు సమర్థవంతంగా తిప్పికొట్టాలని నిశ్చయించారు. నాయకులందరి ఐక్యతతో పార్టీని బలోపేతం చేసి, కార్యకర్తల సంక్షేమంతో పాటు, జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఈ వేదికగా నాయకులు స్పష్టం చేశారు.

## నేడు కొలిమిగుండ్లలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, మంత్రికి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటన...

**కొలిమిగుండ్ల** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో నేడు జిల్లా కలెక్టర్ రాజకుమారి, రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటిస్తున్నట్లు ఎంపీడీవో దస్తగిరి బాబు తెలిపారు. కొలిమిగుండ్ల గ్రామంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తన సొంత నిధులు 9 లక్షల రూపాయలతో నిర్మించిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఘనంగా ప్రారంభించబోతున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, టిడిపి మండల ప్రచార కార్యదర్శి కోటపాడు శివరామిరెడ్డి, ఇరువురు సంయుక్తంగా కలిసి తెలిపారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా మండలంలోని హనుమంతు గుండం గ్రామ సమీపంలో ఉన్న చెరువు వద్ద జలధార జలహారతి కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి పాల్గొననున్నారు. కావున మండలంలోని కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి తెలిపారు.

# జూన్ 4న వస్తున్న రామ్ చరణ్ పెద్ది..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, డైరెక్టర్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ రూరల్ యాక్షన్ డ్రామా విడుదల తేదీని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాను ఈ ఏడాది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్టు శుక్రవారం వెల్లడించారు. ఈ మేరకు రామ్ చరణ్ తన సోషల్ మీడియా ఖాతాలో, "జూన్ 4న 'పెద్ది'ని కలవండి. థియేటర్లలో కలుసుకుందాం" అని పోస్ట్ చేశారు. ఈ మేరకు రిలీజ్ పోస్టర్ ను కూడా పంచుకున్నారు.సినిమా షూటింగ్ మొత్తం పూర్తయిన వెంటనే ఈ ప్రకటన రావడం గమనార్హం. మే 1వ తేదీ తెల్లవారుజామున, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు 'పెద్ది' షూటింగ్ పూర్తయినట్టు ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ సందర్భంగా రామ్ చరణ్‌తో తన ప్రయాణం గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. "రామ్ చరణ్‌తో 'పెద్ది' ఒక మధురమైన ప్రయాణం. ఆయనతో పనిచేయడం చాలా ప్రత్యేకం. తెరపై పవర్‌హౌస్ పెర్ఫార్మర్, తెర వెనుక అద్భుతమైన స్నేహితుడు. మేమిద్దరం కలిసి సృష్టించిన జ్ఞాపకాలకు కృతజ్ఞతలు" అని రత్నవేలు పేర్కొన్నారు. ప్రతి ఫ్రేమ్‌లో అద్భుతమైన నటనను ప్రదర్శించడమే కాకుండా, నిజ జీవితంలోనూ ఎంతో స్నేహపూర్వకంగా ఉండే వ్యక్తి అని చరణ్‌ను ఆయన కొనియాడారు.ఈ సినిమా కోసం చివరిగా ఒక స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించినట్టు గతంలోనే వార్తలు వచ్చాయి. హైదరాబాద్‌లో రామ్ చరణ్‌పై ఈ పాటను చిత్రీకరించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ పాటలో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే ఒక సర్‌ప్రైజ్ ఎలిమెంట్ ఉంటుందని యూనిట్ వర్గాలు తెలిపాయి. ట్యూన్, డ్యాన్స్, గ్రాండ్ సెట్, అందులోని సర్‌ప్రైజ్‌తో ప్రేక్షకులు థియేటర్లలో ఉర్రూతలూగడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.

ఇది మరో చార్ట్‌బస్టర్ అవుతుందని అప్పట్లో పేర్కొన్నారు.వాస్తవానికి ఈ సినిమాను ముందుగా విడుదల చేయాలని భావించినా, పోస్ట్ ప్రొడక్షన్ పనులకు మరింత సమయం కేటాయించేందుకే జూన్‌కు వాయిదా వేస్తున్నట్టు వారం క్రితం నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ ప్రకటించింది. "మా సినిమా పాటలు, గ్లింప్స్‌కు వస్తున్న స్పందన అద్భుతంగా ఉంది. సినిమా టాకీ పార్ట్ పూర్తయింది, కేవలం ఒక పాట మాత్రమే మిగిలి ఉంది. ఎడిట్ చూసుకున్నాం, అవుట్‌పుట్‌తో చాలా సంతోషంగా ఉన్నాం. ఇంత మంచి కంటెంట్‌ను అత్యుత్తమంగా అందించాలనుకుంటున్నాం. అందుకే మా టెక్నీషియన్లకు, పోస్ట్ ప్రొడక్షన్ బృందానికి కాస్త ఎక్కువ సమయం ఇచ్చి, పూర్తి నాణ్యతతో మీ ముందుకు రావాలని నిర్ణయించుకున్నాం" అని ఆ ప్రకటనలో వివరించింది. అందుకే సినిమాను జూన్‌కు వాయిదా వేస్తున్నామని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపింది. ఇప్పుడు ఆ తేదీని ఖరారు చేశారు.బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది'పై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. సీనియర్ నటులు శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతికంగానూ ఈ సినిమా ఉన్నత ప్రమాణాలతో తెరకెక్కుతోంది. ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, అవినాష్ కొల్లా ఆర్ట్ డైరెక్షన్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.




# 'జెట్లీ' చేపట్టే సీక్రెట్ ఆపరేషన్



సత్య, వెన్నెల కిషోర్, రియా సింఘా, అజయ్ ప్రధాన పాత్రల్లో నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ 'జెట్లీ' నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. రితేష్ రానా దర్శకత్వంలో చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. గురువారం కొత్త ట్రైలర్‌ను విడుదల చేశారు. మధ్యతరగతి ప్రజలను మోసం చేసి దుబాయ్‌కి పారిపోతున్న ప్రజాపతిని (అజయ్) పట్టుకోవడానికి నిర్వహించే సీక్రెట్ ఆపరేషన్ నేపథ్యంలో ట్రైలర్ ఆసాంతం వినోదాన్ని పంచింది. హీరో సత్య సీరియస్‌గా కనిపిస్తూనే నవ్వించారు. యాక్షన్ సీన్స్‌లో కూడా వినోదాన్ని పండించారు. సత్య-వెన్నెల కిషోర్ కామెడీ హైలైట్‌గా నిలిచింది. ఫైట్ నేపథ్యంలో సాగే డార్క్ కామెడీ చిత్రమిదని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కాలభైరవ సంగీతాన్నందించారు.



# క్రమశిక్షణ లేదు..

## - ఒళ్లు బలిసి సినిమాలు తీస్తున్నారు: రవిబాబు



టాలీవుడ్ నటుడు, దర్శకుడు రవిబాబు తన తాజా చిత్రం 'రేజర్' విడుదల సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పరిశ్రమలో పెను సంచలనంగా మారాయి. మే 8న తన తండ్రి చలపతిరావు జయంతి సందర్భంగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న తరుణంలో, ఆయన చేసిన విమర్శలు చర్చనీయాంశమయ్యాయి. ప్రస్తుత సినిమా నిర్మాణ విధానంపై రవిబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డిజిటల్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో క్రమశిక్షణ కరవైందని ఆయన ఆరోపించారు. గతంలో ఫిల్మ్ (రీల్) మీద షూటింగ్ చేసేటప్పుడు ప్రతి అడుగు ఎంతో ఖరీదైనదని, అందుకే నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంతో అంకితభావంతో పనిచేసేవారని రవిబాబు గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అంతా డిజిటల్ కావడంతో బాధ్యతారాహిత్యం పెరిగిందని ఆయన మండిపడ్డారు. "ఇప్పుడు చిప్ తీయడం, డేటా తుడిచేయడం సులభమైపోయింది. దీనివల్ల సమయానికి, డబ్బుకి విలువ లేకుండా పోయింది. సరైన ప్రొడక్షన్ ప్లానింగ్ ఉండటం లేదు. నిజం చెప్పాలంటే, ఇప్పుడు సినిమాలు తీసేవాళ్ళు ఒళ్ళు బలిసి తీస్తున్నారు" అని ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి.రవిబాబు వాడిన 'ఒళ్ళు బలిసి' అనే పదంపై సోషల్ మీడియాలో యుద్ధం మొదలైంది. నేటి తరం స్టార్ హీరోలను, టెక్నీషియన్లను ఉద్దేశించి ఇలాంటి పదజాలం వాడటం సరికాదని పలువురు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'రేజర్' సినిమాను బహిష్కరించాలనే డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయి.మరోవైపు, రవిబాబు వ్యాఖ్యల్లో వాస్తవం ఉందని కొందరు సమర్థిస్తున్నారు. విచ్చలవిడిగా బడ్జెట్ పెంచేస్తూ, క్రమశిక్షణ లేకుండా షూటింగ్‌లు చేయడం వల్ల నిర్మాతలు రోడ్డున పడుతున్నారని, ఆయన అన్నది పచ్చి నిజమని వారు వాదిస్తున్నారు.

# వైసీపీ నేతలపై యాంకర్ రష్మి ఫైర్..

## - కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఏపీలో ఇంధన కొరతపై నిరసన తెలుపుతూ వైసీపీ నేత భూమన అభినయ్ రెడ్డి చేసిన వినూత్న ప్రయోగం ఇప్పుడు జంతు హింస వివాదానికి దారితీసింది. రాజకీయ నిరసనల కోసం మూగజీవాలను హింసించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రముఖ యాంకర్ రష్మి కూడా ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివాదం వివరాల్లోకి వెళితే... తిరుపతిలో పెట్రోల్, డీజిల్ కొరతను నిరసిస్తూ ఒక ఆటోను ఎడ్లబండిపై ఎక్కించి నిరసన ప్రదర్శన చేపట్టారు. అయితే, కేవలం ఆటోనే కాకుండా, అందులో మనుషులు కూర్చోవడం, ఎడ్లబండి పైన కూడా జనం ఉండటంతో ఆ భారాన్ని మోయలేక ఎద్దు తీవ్రంగా ఇబ్బంది పడింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, రాజకీయ ప్రయోజనాల కోసం ఎద్దులను అంతలా హింసించాలా? అంటూ నెటిజన్లు, టీడీపీ మద్దతుదారులు, జంతు ప్రేమికులు మండిపడుతున్నారు. జంతు ప్రేమికురాలిగా పేరున్న నటి, యాంకర్ రష్మి ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. "ఆ ఎద్దు పడ్డ ఆవేదన ఈ మనుషులపై వెయ్యి రెట్లు ఎక్కువగా పడాలి" అంటూ ఆమె తన ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. పెటా, యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఈ ఘటనపై తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఇటీవలే 40 హస్కీ కుక్కలను చంపేసిన ఘటనను కూడా గుర్తు చేస్తూ, మూగజీవాల పట్ల జరుగుతున్న క్రూరత్వానికి బాధ్యత ఎవరు వహిస్తారని ఆమె ప్రశ్నించారు.

# కేప్ టౌన్ వీధుల్లో

# షారుఖ్-దీపికా సందడి

## - 'కింగ్' షూటింగ్‌తో హీటెక్కిన దక్షిణాఫ్రికా!



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్, స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె మళ్ళీ కలిసి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారు. వీరిద్దరూ జంటగా సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న హై-ఓల్టేజ్ యాక్షన్ డ్రామా 'కింగ్'. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం దక్షిణాఫ్రికాలోని కేప్ టౌన్‌లో శరవేగంగా జరుగుతోంది. తాజాగా కేప్ టౌన్ వీధుల్లో వీరిద్దరూ కలిసి ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో లీక్ అయ్యి నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలలో షారుఖ్ ఖాన్ 'సాల్ట్ అండ్ పెప్పర్' లుక్‌లో ఎంతో స్టైలిష్‌గా కనిపిస్తుండగా, గర్భవతి అయిన దీపికా పదుకొణె తన ప్రెగ్నెన్సీ గ్లోతో మెరిసిపోతూ షూటింగ్‌లో పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంటోంది. వీరిద్దరి మధ్య ఒక రొమాంటిక్ సాంగ్ లేదా సినిమాకు అత్యంత కీలకమైన సన్నివేశాలను అక్కడ చిత్రీకరిస్తున్నట్లు సినీ వర్గాల సమాచారం. దాదాపు రూ. 350 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ సినిమా ద్వారా షారుఖ్ కుమార్తె సుహానా ఖాన్ వెండితెరకు పరిచయం కాబోతుండటం విశేషం. ఇక పవర్‌ఫుల్ విలన్ పాత్రలో అభిషేక్ బచ్చన్ కనిపిస్తుండగా, సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. షారుఖ్ మరియు దీపికా కాంబినేషన్ అంటేనే బాక్సాఫీస్ దగ్గర రికార్డుల వేట మొదలవుతుందని అభిమానులు ఇప్పటికే భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని 2026 డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు మేకర్స్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఓటీటీలోకి 'రాకాస'..

## - హారర్ కామెడీ ఎందులో స్ట్రీమింగ్ కానుంది అంటే..!




యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో, నయన్ సారిక హీరోయిన్‌గా నటించిన హారర్ కామెడీ చిత్రం రాకాస ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. దర్శకురాలు మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రం థియేటర్లలో మంచి స్పందన అందుకున్న తర్వాత డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. చిన్న సినిమాగా వచ్చినప్పటికీ, మంచి నిర్మాణ విలువలు, వినోదాత్మక కథతో ప్రేక్షకులను ఆకట్టుకున్న 'రాకాస' ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ వేదికగా నేటి నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మిస్ అయిన వారు ఇప్పుడు ఈ సినిమాను ఇంటి వద్దే ఆస్వాదించే అవకాశం పొందుతున్నారు. ఈ సినిమా హారర్ ఎలిమెంట్స్‌తో పాటు కామెడీ మేళవింపుతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించబడింది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, పిల్లలతో కలిసి చూసేందుకు సరదాగా ఉండే కంటెంట్‌గా ఇది నిలుస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. వీకెండ్ లేదా హాలిడే టైంలో ఫ్యామిలీతో కలిసి చూడడానికి ఇది మంచి ఆప్షన్‌గా చెప్పవచ్చు.ఈ చిత్రాన్ని నిహారిక కొణిదెల సమర్పించగా, జీ స్టూడియోస్ నిర్మాణ బాధ్యతలు చేపట్టింది. టెక్నికల్‌గా కూడా సినిమా మంచి స్థాయిలో ఉండటం, వినోదాన్ని అందించే కథా రూపకల్పన ఉండటం ఈ చిత్రానికి ప్లస్‌గా మారాయి.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com